www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 89 | మంగళవారం | 10 సెప్టెంబర్ 2024

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి

తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి! వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

✆ : 99484 33277 / 7288825681






# ఆ ఎమ్మెల్యేలపై చర్య తీసుకోండి..

నాలుగు వారాల్లో తేల్చండి ● లేకుంటే సుమోటోగా స్వీకరిస్తాం

- అసెంబ్లీ స్పీకర్‌కు హైకోర్టు ఆదేశం
- కాంగ్రెస్‌లోకి 10మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- ముగ్గురు ఎమ్మెల్యేలపై బీజేపీ, బీఆర్ఎస్ పిటిషన్లు
- పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు హైకోర్టు బిగ్ షాక్



**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. ఆ ఎమ్మెల్యేల అనర్హతపై కీలక తీర్పునిచ్చింది. 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది. అప్పటిలోగా నిర్ణయం తీసుకోకపోతే సుమోటో కేసుగా విచారిస్తామని స్పష్టం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు హైకోర్టులో పలు పిటిషన్లు వేశారు.పార్టీ మారిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై

మిగతా 2 లో




భారీ వర్షాలతో తెలంగాణకు

# తీవ్ర నష్టం

- కూలిపోయిన, దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు
- ప్రతి కుటుంబానికి రూ.16,500 ఆర్థిక సహాయం
- మృతుల కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు 5 లక్షలు
- ముపునకు గురైన ప్రతి ఎకరానికి రూ. 10 వేల సహాయం
- తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- యుద్ధప్రతిపాదికన తాత్కాలికంగా రహదారుల మరమత్తులు
- డాక్యుమెంట్స్ కొట్టుకుపోయాయని ఆందోళన చెందొద్దు
- ప్రతి పోలీసు స్టేషన్లో ఫిర్యాదుల కోసం ప్రత్యేక కౌంటర్
- భారీ వర్షాలు, వరదలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం
- రెవెన్యూ, హౌసింగ్, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** వరద ప్రభావిత ప్రాంతాలలో యుద్ధ ప్రతిపాదికన బాధితులకు సహాయం అందించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బాధితులకు ఈ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి బాధితుని వరకు సహాయం అందిస్తామని ప్రకటించారు. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని 33 జిల్లాలను వర్షాప్రభావిత జిల్లాలుగా ప్రకటించామని తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రిసలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్, వ్యవసాయ, పంచాయితీరాజ్, విద్యుత్, విద్య, రోడ్లు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఆయా శాఖలకు సంబంధించి ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు కావల్సిన అంశాలపై పకడ్బంధిగా అంచనా వేయాలని సూచించారు. కేంద్రానికి ప్రతిపాదించే నివేదికలలో పొందుపరచవలసిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తయారు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వరద ప్రాంతాలలో ఎనుమరేషన్ కూడా పక్కాగా జరగాలని సూచించారు. ఆయా శాఖల పరంగా జరిగిన నష్టాన్ని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు.

మిగతా 2 లో




# తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు

- విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లోకి వెళ్లకుండా వెసులుబాటు
- ఇన్‌స్టిట్యూట్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
- నాంపల్లిలో ఐఐహెచ్‌టీని వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం రేవంత్

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. సోమవారం నాంపల్లిలో ఐఐహెచ్‌టీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఐహెచ్‌టీని ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడి ఐఐహెచ్‌టీకి అనుమతులు తెచుకున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు యూనివర్శిటీలో ఐఐహెచ్‌టీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తామని చెప్పారు. ఒక్కో విద్యార్థికి నెలకు 2500 స్టైఫండ్ ఇస్తామని హామీ ఇచ్చారు.గతంలో సినీ తళుకు బెళుకులు కూడా చేనేతకి తెచ్చారు. కానీ నేతన్నల రాత మారలేదు. గతంలో సిరిసిల్లలో కార్మికులకు బకాయిలు పెట్టారు. ఆ మొత్తం మేము అధికారంలోకి

మిగతా 2 లో



## అసెంబ్లీ కమిటీల ఏర్పాటు

- పీఏసీ చైర్మన్‌గా అరికపూడి గాంధీ
- స్పీకర్ నిర్ణయంపై హరీశ్‌రావు మండిపాటు

2 లో




## బీసీ కమిషన్ చైర్మన్‌గా నిరంజన్ బాధ్యతలు

2 లో

## పర్యావరణహితంగా గ్రీన్ ఫార్మాసిటీ

- సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలి
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

2 లో



## ఉప ఎన్నికలు ఖాయం

- హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ హర్షం
- పార్టీ మారిన వారు మాజీలు కాక తప్పదు
- ప్రభుత్వానికి చెంపపెట్టు అన్న కేటీఆర్

3 లో



## ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

- పార్టీ మారిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము భాగస్వాములం కాము
- సీపీఐ కార్యదర్శి కూనంనేని

3 లో



## సికింద్రాబాద్, చర్లపల్లి స్టేషన్ల అభివృద్ధి

- రైల్వే టర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు సహకరించండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

4 లో

# హైదరాబాద్-నాగపూర్ మధ్య వందే భారత్

- 15న ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రారంభం
- కిషన్ రెడ్డి వెల్లడి

**ఖైరతాబాద్, ప్రజానావ:** తెలంగాణ గడ్డ నుంచి మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు పరుగులు పెట్టనుంది. సికింద్రాబాద్ -నాగ్‌పుర్ స్టేషన్ల మధ్య ఈ సెమీ హైస్పీడ్ రైలు సర్వీసులందించేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 15న ప్రధాని నరేంద్ర మోదీ వందే భారత్ రైలును వర్చువల్‌గా ప్రారంభిస్తారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోమవారం అధికారికంగా వెల్లడించారు. ఇప్పటికే తెలంగాణ నుంచి పలు ప్రాంతాలకు నాలుగు వందే భారత్ రైళ్లు సేవలందిస్తుండగా.. ఐదో రైలు ఈ నెల 15నుంచి పరుగులు పెట్టబోతోందన్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ రైలు రెండు నగరాల మధ్య 578 కి.మీల దూరాన్ని కేవలం ఏడు గంటల 15 నిమిషాల్లోనే పూర్తి చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. షెడ్యూల్ ప్రకారం.. ఈ రైలు నాగ్‌పుర్‌లో ఉదయం 5 గంటలకు బయల్దేరి.. మధ్యాహ్నం 12.15గంటలకు సికింద్రాబాద్ చేరుకోనుంది. తిరిగి మధ్యాహ్నం 1 గంటకు సికింద్రాబాద్‌లో బయల్దేరి.. రాత్రి 8.20గంటలకు నాగ్‌పుర్ చేరుకుంటుందని 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాజీపేట, రామగుండం, బల్లార్షా, చంద్రాపుర్, సేవాగ్రామ్ స్టేషన్లలో ఈ రైలు ఆగుతుందని తెలిపారు.



# పర్యావరణహితంగా గ్రీన్ ఫార్మాసిటీ

**ఖైరతాబాద్, ప్రజానావ:** హైదరాబాద్ శివారులోని గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యావరణహితంగా కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో సీఎంతో పాటు పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ముచ్చర్ల ప్రాంతంలో ఇప్పటికే ఎంపిక చేసిన పరిసరాల్లో గ్రీన్ ఫార్మా సిటీని అద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశ్రమల అభివృద్ధి జరగాలన్నారు. అక్కడ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల నిర్మాణాలను వీలైనంత తొందరగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేయాలని సూచించారు. గ్రీన్ ఫార్మా సిటీలో పెట్టుబడులకు ఇప్పటికే పేరొందిన ఫార్మా కంపెనీలు ముందుకు వస్తున్నాయని, త్వరలోనే ఆ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతామని సీఎం తెలిపారు. ఔషధాల తయారీ కంపెనీలు, బయోటెక్ అండ్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలకొల్పే అత్యాధునిక గ్రీన్ ఫార్మా సిటీ సింగిల్ స్టాప్‌గా ఉండాలని అభిప్రాయపడ్డారు. యాంటీ బయాటిక్స్, ఫెర్మంటేషన్ ఉత్పత్తులు, సింథటిక్ డ్రగ్స్, రసాయనాలు, విటమిన్లు, వ్యాక్సిన్లు, డ్రగ్ ఫార్ములేషన్స్, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, ప్రత్యేక రసాయనాలు, కాస్మోటిక్స్ తదితర సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. పరిశోధన, శిక్షణ, నైపుణ్యాలకు అవసరమైన ప్రత్యేక విశ్వ విద్యాలయం ఉంటుందని అన్నారు. హెల్త్ కేర్, ఫార్మా రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా అందులో కోర్సులు నిర్వహించాలని సూచించారు.

# ఆ ఎమ్మెల్యేలపై చర్య తీసుకోండి..

మొదటి పేజీ తరువాయి

వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానందగౌడ్ పిటిషన్ వేశారు. దానంపై అనర్హత వేటు వేయాలని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. వీటన్నింటిని కలిపి హైకోర్టు విచారించగా.. సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను స్పీకర్ పట్టించుకోవడం లేదంటూ పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు.. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది. ఇదిలాఉంటే.. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. పార్టీ దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి పై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానందగౌడ్ తో పాటు.. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుతో పాటు పలు రాష్ట్రాల్లోని న్యాయస్థానాల తీర్పులను, ఫిరాయింపు చట్టం నిబంధనలను కోర్టు దృష్టి తీసుకెళ్లారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం.. పలు దఫాలుగా వాదనలు విన్నది. అనంతరం తీర్పును సోమవారం ఉదయానికి వాయిదా వేసింది. ఈ కేసులో హైకోర్టు ఏం తీర్పు ఇస్తుందోనని అంతా ఉత్కంఠగా ఎదురు చూశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలంటూ స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించింది న్యాయస్థానం. స్పీకర్ కార్యాలయం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అన్న ఉత్కంఠ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో కలుగుతోంది.

# అసెంబ్లీ కమిటీల ఏర్పాటు

**ఖైరతాబాద్, ప్రజానావ:** శాసనసభకు సంబంధించి మూడు కమిటీలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం ప్రకటించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పిఎసి చైర్మన్ గా అరికెపూడి గాంధీ, ఎస్టిమేషన్ కమిటీ చైర్మన్‌గా (అంచనాల కమిటీ) పద్మావతిరెడ్డి, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా శంకరయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా షాద్ నగర్ ఎమ్మెల్యే కే శంకరయ్యని నియమించారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి వి.నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను తెలంగాణ శాసనసభ మొత్తంగా 3 ఆర్థిక కమిటీలను ఏర్పాటు చేసింది. అన్ని కమిటీల్లోనూ మొత్తం 12 మంది చొప్పున సభ్యులు ఉండనున్నారు. ప్రతిపక్ష పార్టీ నేతకు పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఆ పదవి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అరికెపూడి గాంధీకి ఆ పదవి కట్టబెట్టడం హాస్యాస్పదమన్నారు. అయితే.. పీఏసీ పదవి కోసం బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్ నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అధికార పార్టీ నేతను పీఏసీ చైర్మన్‌గా నియమించిందని హరీష్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ ఇవ్వడం దారుణం. పీఏసీ చైర్మన్ విషయంలో ప్రభుత్వ చర్య అప్రజాస్వామికం. నిత్యం రాజ్యాంగం చేతిలో పట్టుకునే రాహుల్ గాంధీ దీనిపై సమాధానం చెప్పాలి. కేంద్రంలో పీఏసీ చైర్మన్ పదవి ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి వేముల, గంగుల కమలాకర్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామ్ రావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, భాను ప్రసాద్ రావు, ఎల్ రమణ, సత్యవతి రాథోడ్ నియామకం అయ్యారు.



# బీసీ కమిషన్ చైర్మన్‌గా నిరంజన్ బాధ్యతలు


**ఖైరతాబాద్, ప్రజానావ:** బీసీ కమిషన్ చైర్మన్ గా కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్ బాధ్యతలు తీసుకున్నారు. అలాగే సభ్యులుగా రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఖైరతాబాద్ లోని కమిషన్ కార్యాలయంలో జరిగిన ఈ పదవీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోపాటు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన, వీ హనుమంత రావు, బీసీ కమిషన్ అధికారులు హాజరయ్యారు. వీరిని మంత్రి తదితరులు అభినందిచారు.

# తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు

మొదటి పేజీ తరువాయి

వచ్చాక విడుదల చేశాం. బతుకమ్మ చీరలకు కట్టుకునే స్థాయిలో నాణ్యత లేవు. మంచి డిజైన్‌తో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఒక్కొక్కరి ఏడాదికి 2 చీరలు ఇస్తాం. బతుకమ్మ చీరలు ఆగిపోయాయని ఆలోంచాల్సిన అవసరం లేదు అని రేవంత్ రెడ్డి అన్నారు. నేతన్నలకు రుణమాఫీ ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీకి ఇప్పుడే ఆదేశాలు ఇస్తున్నామని అన్నారు. ' మీ సమస్యల పరిష్కారానికి మీ అన్నగా ఎప్పుడు ముందు ఉంటా. కొడంగల్ నియోజక వర్గంలోని నేతన్నలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. నేతన్న కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులు. త్యాగాలు చేస్తే ఎలా వేలాది కోట్ల ఆస్తులు సంపాదించారు. పదవిని తృణప్రాయంగా త్యాగం చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. కేసీఆర్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువ నీడ ఇచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. నాంపల్లిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని వర్చువల్‌గా ప్రారంభించారు. లలిత కళాతోరణంలో ఇందుకు సంబంధించిన ప్రారంభోత్సవం నిర్వహించారు. చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ బాపూజీ స్థలం ఇచ్చారన్నారు. తెలంగాణ కోసం పదవులను తృణప్రాయంగా వదులుకున్నారని చెప్పారు. కానీ కొంత మంది రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలు, ఉపఎన్నికలు తెచ్చారన్నారు. ఆ ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగమని చెప్పుకొంటున్నారని విమర్శించారు. గజ్వేల్‌లో ఫాంహౌస్‌లు ఏర్పాటు చేసుకున్నారన్నారు. కేసీఆర్, కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలకు తేడా గమనించాలన్నారు. ఉప ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లతో బాగుపడిందెవరో





ప్రజలకు తెలుసన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ ఎప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు. ఐఐహెచ్‌టీకీ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకుందామన్నారు. ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేయాలని ప్రధాని, కేంద్రమంత్రులను కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వారు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి తక్షణమే మంజూరు చేశారని చెప్పారు. నాంపల్లి తెలుగు వర్సిటీలో ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేనేతల జీవన విధానంలో మార్పులు రాలేదు. సిరిసిల్ల నేతన్నలకు బకాయిలు చెల్లించలేదు. కాంగ్రెస్ వచ్చాక వెంటనే వాటిని విడుదల చేశాం. 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏటా 2 చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. చేనేతల రుణభారం రూ.30 కోట్లు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కుల, చేతి వృత్తులకు సముచిత న్యాయం చేస్తాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. నైపుణ్యం గల చేనేత కళాకారులు, నూతన ఆవిష్కర్తల కోసం ఐఐహెచ్‌టీ ప్రారంభించారు. చేనేత రంగంలో ఆవిష్కర్తల ప్రోత్సాహానికి ప్రత్యేక కోర్సులు, శిక్షణ కార్యక్రమాలను ఇక్కడ అందించనున్నారు. అధునాతన పరిశోధన అవకాశాలను ఈ సంస్థ కల్పించనుంది. ఏటా 60 మందికి టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సులు ఇవ్వనున్నారు. రైతన్న, నేతన్నలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. చేనేత సమస్యలకు సాంకేతికతే ముఖ్య కారణం. చేనేత ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతులు కావాలి. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. మన పిల్లలకు మన నైపుణ్యం అందించేందుకు ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ సమయంలో కేవలం 10 రోజుల్లోనే ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేశాం. ప్రస్తుతానికి ఐఐహెచ్‌టీ తరగతులు తెలుగు వర్సిటీలో అందిస్తున్నాం. త్వరలో ఐఐహెచ్‌టీని స్కిల్ వర్సిటీకి తరలింపు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి. చిన్న వయస్సులోనే రేవంత్ సీఎం అయ్యారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని కృషి చేస్తున్నారని అన్నారు.

# భారీ వర్షాలతో తెలంగాణకు తీవ్ర నష్టం

మొదటి పేజీ తరువాయి

భారీ వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 33 మంది మృతి చెందారని ఇందులో ప్రధానంగా ఖమ్మంలో 6 మంది, కొత్తగూడెంలో 5 మంది, ములుగులో 4 మంది, కామారెడ్డిలో ముగ్గురు, వనపర్తిలో ముగ్గురు చనిపోయారని అధికారులు మంత్రికి వివరించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని కూడా అందచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఇండ్లు పూర్తిగా పాక్షికంగా కూలిపోయాయి. వీటిని వెంటనే గుర్తించి బాధితులకు రూ. 5 లక్షల రూపాయలతో ఉచితంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు సంబంధించి పక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. వర్షాలలో దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.16,500 చొప్పున సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా వరద సహాయం పూర్తిగా ఆ÷-లనైన్ ద్వారానే బాధితుల అక్కౌంట్లోకి జమ చేస్తున్నామని వెల్లడించారు. వరద సమయంలో గౌరవ ముఖ్యమంత్రి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించినప్పుడు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారని, అయితే జరిగిన నష్టాన్ని చూసి మానవతా దృక్పథంతో రూ.16,500 కి పెంచినట్టు వెల్లడించారు. ఈ సహాయాన్ని ఈరోజు నుంచే బాధితులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం లక్షలాది ఎకరాల పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు మంత్రిగారికి తెలిపారు. వరద ముప్పుకు గురైన ప్రతి ఎకరానికి రూ.పదివేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.



దాదాపు తెలంగాణ వ్యాప్తంగా 358 గ్రామాలు వరద ముప్పుకు గురి కాగా, దాదాపు 2 లక్షల మంది ప్రభావితం అయినట్లు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం 158 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందస్తు చర్యల వల్ల 2,454 మందిని రక్షించామని తెలిపారు. 13,494 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. భారీ వర్షాలు, వరదలతో ఆర్‌బి, పంచాయితీరాజ్ విభాగాలకు సంబంధించి వేలాది కిలోమీటర్ల రహదారులు దెబ్బ తిన్నాయని, గ్రామీణ మారుమూల ప్రాంతాలలో ఇప్పటికే తాత్కాలిక మరమత్తులు చేపట్టి కొన్ని రోడ్లను పునరుద్ధరించామని శాశ్వత ప్రతిపాదికన మరమత్తులు చేపట్టడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రెండు మూడు రోజుల్లో తయారు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అలాగే మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన మరమత్తులను శాశ్వత ప్రతిపాదికన చేపట్టాలని సూచించారు. తాత్కాలిక మరమత్తులతో ఆశించిన ప్రయోజనం ఉండకపోవచ్చని మంత్రి అభిప్రాయపడ్డారు. అంగన్వాడీ, ప్రభుత్వ ఆసుపత్రులు, పాటశాలలు, ప్రాథమిక హెల్త్ సెంటర్లు పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న వివరాలను 24 గంటల్లో సచివాలయంలోని ఆయా విభాగాలకు పంపించాలని కలెక్టర్లను ఆదేశించారు. వర్షాలు, వరదలకు చాలా ఇండ్లల్లోకి నీరు చేరి ఇంటి యజమాని భూ పత్రాలు, ఆస్తి పత్రాలు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డులతో పాటు విలువైన పత్రాలు తడిచి పోయాయి, కొట్టుకుపోయాయి. ఈ బాధితులందరూ స్థానికంగా ఉన్న పోలీసు స్టేషన్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఆ డూప్లికేట్ పత్రాలను అందిస్తారని ఈ విషయంలో బాధితులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తడిసిన ధాన్యాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రతి గింజను కనీస మద్ధతు ధరకు కొనుగోలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. వ్యర్థాలను ప్రభుత్వ భూముల్లో పోయడం వల్లనే సూర్యపేట, పాలేరుకు భారీగా నష్టం జరిగింది. ఆ వ్యర్థాలతో వరద నీరు పోవడానికి వీలు లేకుండా పోయింది. జరిగిన నష్టాన్ని ఆ ఏజెన్సీల నుంచే వసూలు చేయాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు. రెండు ఏజెన్సీలు 18 లక్షల క్యూబిక్ మీటర్ల వ్యర్థాలను పోశారని అధికారులు వివరించారు.

## రాజకీయ నేతలతో 16వ కేంద్ర ఆర్థిక సంఘం సమావేశాలు




**హైదరాబాద్, ప్రజానావ:** కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ పనగారియా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం ప్రజాభవన్ లో పలు సంస్థలు రాజకీయ పార్టీలు స్థానిక సంస్థలు వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులతో విస్తృత స్థాయిలో సమావేశం అయ్యింది. ఆర్థిక సంఘం చైర్మన్ డా. అర్వింద్ పనగారియా, సభ్యులు అజయ్ నారాయణ్ జా, అన్నీ జార్జ్ , డా. మనోజ్ పాండా, సౌమ్య కాంతి ఘోష్, సంఘం కార్యదర్శి రిత్విక్ పాండే ల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ లు, మున్సిపాలిటీల మేయర్లు చైర్మన్ లతో ముందుగా సమావేశమైంది. అనంతరం గ్రామపంచాయతీల మాజీ సర్పంచులు, జడ్పిటిసిలు, ఎంపీపీలతో, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సంఘ సభ్యులతో అధికారులతో సమావేశమైంది. వ్యాపార వాణిజ్య సంస్థలైన అలీఫ్, ఫిక్కీ, సి.ఐ.ఐ ప్రతినిధులతో సమావేశం జరిగింది. సాయంత్రం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కేంద్ర ఆర్థిక సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు సిరిసిల్ల రాజయ్య, టి రామ్మోహన్ రెడ్డి, బిజెపి పార్టీ నుండి ఈటల రాజేందర్, కాసం వెంకటేశ్వర్లు, ప్రకాష్ రెడ్డి, బిఆర్ఎస్ నుండి టి హరీష్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వివేకానంద, సిపిఎం నుండి నంద్యాల నరసింహారెడ్డి, టిడిపి నుండి సామా భూపాల్ రెడ్డి, ఎన్ దుర్గాప్రసాద్, బీఎస్పీ నుండి జనత్ కుమార్, బి ఈశ్వర్, ఎంఐఎం పార్టీ నుండి అక్బరుద్దీన్ ఓవైసీ, సయ్యద్ అమీన్ జాఫ్రీ, అహ్మద్ బలాల, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి సుధాకర్, బుర్ర రేణు గౌడ్, అబ్బాస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అలజడి రేపే కుట్ర

## రామేశ్వరం కేఫ్ పేలుడులో చార్జిషీట్

**బెంగళూరు:** మార్చి 3న బెంగళూరలోని రామేశ్వరం కేఫ్‌లో జరిగిన పేలుడుకు సంబంధించిన కేసులో నలుగురు ఉగ్రవాదులపై ఎన్ఐఏ చార్జిషీటు దాఖలు చేసింది. ముసావిర్ హుస్సేన్ సాజిబ్, అబ్దుల్ మత్తీన్ తా హా, మాజ్ మునీర్ అహ్మద్, ముజామ్మిల్ షరీఫ్‌గా ఈ నలుగుర్ని గుర్తించారు. పేలుడు జరిగిన తర్వాత ఉగ్రవాత కోణం ఉందని బయటపడటంతో కేసును ఎన్ఐఏకు బదిలీ చేశారు. దర్యాప్తు చేసిన ఎన్ఐఏ.. చార్జిషీటు దాఖలు చేసింది. ఈ నలుగురు దేశంలో అలజడి రేపాలన్న చాలా పెద్ద ప్లాన్ తోనే ఉగ్రవాద కార్యకలాపాలు ప్రారంభించారని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తన చార్జిషీట్‌లో తెలిపింది. బెంగళూరులోని బీజేపీ కార్యాలయంపై భారీ దాడికి ప్లాన్ చేసినట్లుగా గుర్తించారు. రామేశ్వరం కేఫ్ పేలుడు తర్వాత వీరి నెట్‌వర్క్ మొత్తాన్ని ఔఎం చేదించింది. నలుగుర్ని అరెస్టు చేసింది. కేఫ్‌లో బాంబు పెట్టి వెళ్తున్న సమయంలో ఓ టెర్రరిస్టు మాస్క్ పెట్టుకుని టోపీ పెట్టుకుని ఉన్నాడు. తనను ఎవరూ గుర్తించకుండా ఆ పని చేశాడు. అయితే.. అత్యధునిక టెక్నాలజో ఆ నిందితుడ్ని గుర్తించారు. వీరందర్నీ ఔఎం చట్టాల కింద అరెస్టు చేయడంతో ఇప్పుడల్లా బెయిల్ వచ్చే అవకాశం లేదని భావిస్తున్నారు. వీరి నుంచి అదనపు సమాచారం రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ముగ్గురు తెర వెనుక ఉండి.. ఒకరు మాత్రమే గుర్తు పట్టకుండా వచ్చి అనుమానం రాకుండా బాంబు పెట్టి వెళ్లారు. అది టైమ్ బాంబుగా తర్వాత గుర్తించారు. ఈ ఘటనలో మొత్తం పది మంది తీవ్రంగా గాయపడ్డారు మొత్తంగా శోధన జరిగి నలుగుర్ని అరెస్టు చేసి చార్జిషీటు దాఖలు చేయడంతో.. దేశంలో మరిన్ని దాడులను విజయవంతంగా అడ్డుకున్నట్లయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
మంగళవారం
10 సెప్టెంబర్ 2024


## ఢిల్లీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి ఇంట్లో సోదాలు



### సీబీఐ సోదాల్లో 2.39 కోట్ల నగదు పట్టివేత

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 :** ఢిల్లీ పొల్యూషన్ కంట్రోల్ కమిటీ ఎన్విరాన్‌మెంట్ సీనియర్ ఇంజినీర్ మహమ్మద్ ఆరీఫ్ నివాసంలో సోమవారం సీబీఐ సోదాలు నిర్వహించింది. ఈ సందర్భంగా రూ. 2.39 కోట్ల నగదును సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకుని.. సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఇంజినీర్ అరీఫ్‌తోపాటు పలువురిపై సీబీఐ కేసు నమోదు చేసింది. ప్రైవేట్ సంస్థలకు లైసెన్స్‌లు పునరుద్ధరించే క్రమంలో డీపీసీసీ అనుమతి పొందవలసి ఉంది. అందులోభాగంగా పలు సంస్థల యజమానులు డీపీసీసీ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారు. దాంతో మధ్యవర్తుల ద్వారా ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ అరీఫ్ భారీగా నగదు డిమాండ్ చేశారు. దీంతో వివిధ సంస్థల యజమానులు.. సీబీఐను ఆశ్రయించారు. దాంతో రూ. 91,500 నగదు లంచంగా తీసుకున్న కేసులో ఆరీఫ్, కషలయ శరణ్ సింగ్‌తోపాటు అతడి కుమారుడిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు.

## పార్టీ మారిన వారికి చెంపపెట్టు

### సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వ్యాఖ్య



**సూర్యాపేట, ప్రజానావ:** బీఆర్ఎస్ బి ఫామ్ పై గెలిచి, పార్టీ మారిన ద్రోహులకు చెంప పెట్టులా హైకోర్టు తీర్పు వచ్చింది. ప్రజాస్వామ్యం పై నమ్మకం పెరిగేలా కోర్టు తీర్పు ఉంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజాకోర్టులో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. వారిపై అనర్హత వేటు పడటం ఖాయమన్నారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ఇక హైడ్రా పేరుతో రేవంత్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నడు. హైదరాబాద్ అంటేనే భయపడేలా చేసిండు. చట్టప్రకారం కాకుండా అడ్డగోలుగా బొల్డోజర్లతో రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపు చేస్తూ హైడ్రామా ఆడుతున్నాడు. రేవంత్ చర్యలు రాజ్యాంగ వ్యతిరేకంగా ఉన్నయని మండిపడ్డారు. అసలు చెరువులు ఎన్ని? వాటి హద్దులు ఎన్ని? అని నిర్ణయం జరగాలి. పేదలకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దు. బడా బడా బాబుల విషయంలో ఒకలా పేదల విషయంలో ఒకలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం

● హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ హర్షం ● పార్టీ మారిన వారు మాజీలు కాక తప్పదు ● ప్రభుత్వానికి చెంపపెట్టు అన్న కేటీఆర్

**హైదరాబాద్, ప్రజానావ:** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఈ విషయంపై బీఆర్ఎస్ పార్టీ హై కోర్టులో ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్ వేసింది. తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా కీలక తీర్పు వెలువరించింది. అయితే తెలంగాణ హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ సానుకూలంగా స్పందించింది. ఈ తీర్పుతో ఇక ఉప ఎన్నికలు ఖాయమని పేర్కొంది. ఈ సందర్భంగా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్‌కు హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు. నాలుగు వారాల తర్వాత దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల ఎమ్మెల్యే పదవులు ఊడటం ఖామన్నారు. పార్టీ మారిన అన్ని



నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తప్పవని, మొదటి నుంచి ఇదే విషయాన్ని చెబుతున్నామని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అంటూనే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. న్యాయస్థానాల్లో, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదని కేటీఆర్ అన్నారు.

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక విధానాలకు చెంపపెట్టు అని పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యమన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమన్నారు. అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ తప్పకుండా గెలుస్తుందన్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర శాసన సభాపతి నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడతారని ఆశిస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు.

## అక్రమ నిర్మాణాలకు అనుమతులపై కేసులు

**హైదరాబాద్,ప్రజానావ:** అక్రమ నిర్మాణాల అనుమతులకు సంబంధించి పలువురు ప్రభుత్వ అధికారులపై సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇటీవల ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత సందర్భంగా ఈ అక్రమ అనుమతుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. హైడ్రా ఫిర్యాదు మేరకు అధికారులపై సైబరాబాద్ ఆర్థిక విభాగం పోలీసులు కేసులు నమోదు చేశారు. చందానగర్, బాచుపల్లిలోని ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు తీసుకున్నారు. కేసుల నమోదుతో అధికారులు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్, లాండ్ అండ్ రికార్డ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్‌ఎండీఏ అసిస్టెంట్ ఎ÷–లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్ ముందస్తు బెయిల్‌కు పిటిషన్ చేసుకున్నారు. ఈక్రమంలో ప్రభుత్వ అధికారులకు బెయిల్ ఇవ్వొద్దంటూ కోర్టును ఆర్థిక విభాగం పోలీసులు కోరారు.

## స్పీకర్ నిర్ణయం తీసుకోక తప్పదు

### మాజీ ఎంపీ వినోద్ కుమార్ వ్యాఖ్య



**వరంగల్, ప్రజానావ:** పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్‌పై విచారణ జరిగిందని.. సుదీర్ఘ వాదనలు జరిగాయన్నారు. నాలుగు వారాల్లో విచారించి నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ నిర్లక్ష్యం చేస్తే తామే విచారణ చేస్తామని హైకోర్టు చెప్పిందన్నారు. స్పీకర్ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. 1985లో రాజీవ్ గాంధీ 52వ షెడ్యూల్ సవరణ ద్వారా పార్టీ మారే, పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించే వారిపై అనర్హత వేటు వేయాలని చట్టం తెచ్చారన్నారు. ఒక సమయం దానిలో పెట్టకపోవడమే ఇన్ని అనర్ధాలకు కారణమన్నారు. 39 ఏళ్ల క్రితం చట్టం వచ్చినా అందులో లోసుగులు ఉండడం కొందరికి ఉపయోగంగా మారిందని తెలిపారు. ప్రధాని మోదీ అన్నీ నీతిలే చెప్తారని.. ఎన్నో చట్ట సవరణలు తెచ్చిన మోడీ ఈ చట్ట సవరణ చేయరని మండిపడ్డారు. శాసనసభ స్పీకర్ కోర్టుతో చీవాట్లు తినాలా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, ఖర్గే మాటలను తెలంగాణ స్పీకర్ వినకుండా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని రాజకీయ పార్టీలు పట్టుబట్టి 10వ షెడ్యూల్ రద్దు చేయాలన్నారు. స్పీకర్‌కు 4, 6 వారాల్లో నిర్ణయం తీసుకునేలా చట్ట సవరణ చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం వెంటనే 10వ షెడ్యూల్ రద్దు చేయకుంటే ప్రజలు ప్రజాస్వామ్యం పట్ల ప్రజలకు గౌరవం కోల్పోతారన్నారు. ఆనాడు చట్టం తెచ్చినప్పుడు రాజీవ్ గాంధీ ఇలాంటి స్పీకర్లు ఉంటారని అనుకోలేదన్నారు. చట్టంలో ఏ నేత తప్పు చేయకుండా చేయాలని.. తప్పు చేసే ఆస్కారం ఉండకుండా చూడాలని మాజీ ఎంపీ వినోద్ కుమార్ వ్యాఖ్యలు చేశారు.

## ఇన్సెంటివ్స్ ఇచ్చి పార్టీలో చేర్చుకున్న కాంగ్రెస్

### తెలంగాణ హైకోర్టు అద్భుతమైన తీర్పు



**హైదరాబాద్, ప్రజానావ:** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు అద్భుతమైన తీర్పు ఇవ్వటాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఇన్సెంటివ్స్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు చేశారు. సోమవారం నాడు తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ డబుల్ స్టాండ్ ఏంటి అని ప్రశ్నించారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఒకలా... తెలంగాణలో మరోలా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణలో ఇన్సెంటివ్స్ ఇచ్చి పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి క్యారెక్టర్ లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సబ్ రీజనల్ పార్టీగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అవినీతి సొమ్ముతో పది మంది ఎమ్మెల్యేలను రూ.1000 కోట్లు పెట్టి కొన్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఒక్క నెలలో హైదరాబాద్ రోడ్ల మీద ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను ఉరికిస్తామని పాడి కౌశిక్‌రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ పార్టీకి విజయమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ అన్నారు. తెంగాణ అసెంబ్లీ స్పీకర్ స్వతంత్రంగా వ్యవహరించి.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరారు. స్పీకర్ మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని వివేకానంద గౌడ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక విధానం తెలంగాణలో మరో విధానమా అని ప్రశ్నించారు. అనర్హత వేటు విషయంలో కాలయాపన చేస్తే అపహస్యం కాక తప్పదని విమర్శలు చేశారు. మూడు స్థానాలకు ఉప ఎన్నికలు రాబోతున్నాయని స్పష్టం చేశారు. ముగ్గురు ఎమ్మెల్యేలతో మిగతా వారిపై కూడా నిర్ణయం తీసుకుని వేటు వేయాలని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ తెలిపారు.

## విమర్శలకే ప్రతిపక్షం పరిమితం

● నిర్మాతాత్మక పాత్ర విస్మరణ ● మండిపడ్డ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్

**హైదరాబాద్, ప్రజానావ:** ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి విమర్శలు చేస్తున్నాయని టీపీసీసీ చీఫ్ బి.మహేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏడున్నర లక్షల కోట్ల అప్పు పెట్టి తమ చేతిలో రాష్ట్రాన్ని పెట్టి పోయాడు కేసీఆర్ అంటూ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తుందని స్పష్టం చేశారు. తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 'నాయకులకు.. కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నారు.. ప్రభుత్వం మనదే మరింతగా కష్టపడి పని చేయండని అంటూ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తామన్నారు. ప్రభుత్వాన్ని.. పార్టీని.. సమన్వయం చేసుకుంటూ ముందు వెళ్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ వెల్లడించారు. ÷ూగా... సోమవారం ఉదయం కాంగ్రెస్ నేత మైనంపల్లి ఇంటికి టీపీసీసీ చీఫ్ వెళ్లారు. ఖమ్మం వరద బాధితులకు కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు సహాయం చేస్తున్నారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకుల వ్యాన్‌లను టీపీసీసీ చీఫ్ జెండా ఊపి ప్రారంభించారు. వరద బాధితులకు నిత్యావసర సరుకులను మైనంపల్లి పంపిణీ చేయనున్నారు. 50లక్షల రూపాయల విలువ చేసే సరుకులను ఖమ్మంకు పంపించారు. ఈ క్రమంలో మైనంపల్లి నివాసంలో జెండా ఊపి సరుకుల వ్యాన్‌లను మహేష్ కుమార్ ఖమ్మంకు పంపారు. 25 కేజీల బియ్యం బ్యాగ్‌తో పాటు 11 రకాల సరుకులను వెయ్యి కుటుంబాలకు పంపిణీ చేయనన్నారు.



## పార్టీ మారిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి

- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు సబబే
- కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము భాగస్వాములం కాము
- సీపీఐ కార్యదర్శి కూనంనేని సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ప్రజానావ:** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి, క్రిమినల్ కేసులు పెట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుహైకోర్టు తీర్పుపై ఆయన స్పందించారు. కోర్టు తీర్పుకు అనుగుణంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజీనామా చేయకుండా పార్టీ మారితే ప్రజలను మోసం చేసినట్లుగా భావించాన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి వాటికి తావు ఉండకూడదన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజాస్వామికులపై ఉందన్నారు. ఇకపోతే ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామ్యం కాదంటూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీ మాత్రమే చేశామని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పదవిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించటానికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోందన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం అయితే సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించే వాళ్ళమని తెలిపారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపొద్దని



విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో కేంద్రం రాష్ట్రానికి సహాయం చేయాలన్నారు. జాతీయ విపత్తు కింద తెలంగాణకు కేంద్రం 6వేల కోట్లు ఇవ్వాలని... కానీ తమ అంచనా ప్రకారం 10,000 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కూలిపోయిన, దెబ్బతిన్న ఇళ్లకి, పంట నష్టానికి రూ.10వేలు సరిపోవన్నారు. నష్టపోయిన దానిలో కనీసం సగం అయిన ఇవ్వాలన్నారు. మావోయిస్టులు ఏమైనా రాక్షసులా? నక్సల్‌పై అమిత్ షాకు ఎందుకంత కక్ష అని ప్రశ్నించారు. మావోయిస్టులతో చర్చలు జరపాలన్నారు. మావోయిస్టుల విషయంలో కేంద్రం మాయలో పడి రాష్ట్ర ప్రభుత్వం తప్పులు చేయకూడదని హితవుపలికారు. సెప్టెంబర్ 11నుంచి 17వరకు రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుతామన్నారు. సెప్టెంబర్ 21వ తేదిన భారీ బహిరంగ సభ ఉంటుందని కూనంనేని సాంబశివరావు వెల్లడించారు.

## పార్టీలు మారడం ప్రజాస్వామ్య విరుద్ధం

### హైకోర్టు తీర్పును స్వాగతించిన బిజెపి ఎంపి లక్ష్మణ్



**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణలో కాంగ్రెస్ అసమర్థ పాలన సాగిస్తోందని రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. సీఎం, మంత్రులు ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారు తప్పితే.. ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం, మంత్రులు ఢిల్లీకి గులాములుగా మారారని ఎద్దేవా చేశారు. ప్రజావైద్యం పూర్తిగా పడకేసింది, పేదలు చదువుకునే గురుకులాలను నిర్వీర్యం చేశారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు హైడ్రాను తెరపైకి తెచ్చారు. చట్టం చేయకుండా జీవో ద్వారానే హైడ్రాను నడుపుతున్నారు. ఉచిత బస్సు ప్రయాణం పెట్టి బస్సుల సంఖ్యను తగ్గించారు. రైతుబంధు రాక, రుణమాఫీకాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ 9 నెలల పాలనలో 400 మందికిపైగా రైతులు చనిపోయారు. రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ చేసిన మోసానికి సురేందర్‌రెడ్డి ఆత్మహత్యే తార్కాణం. ఫసల్ బీమా అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది.. కానీ ఇప్పటి వరకు దాని ఊసే ఎత్తట్లేదు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఆందోళన బాట పడితే ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యేల పార్టీమార్పుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలో చేరి మంత్రి అవుతున్నారు. భారాస తరహాలోనే కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోంది. ఎమ్మెల్యేల పార్టీ మార్పుపై స్పీకర్ నిర్ణయం తీసుకోకుంటే కోర్టు నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా విలువలతో కూడిన రాజకీయాలను కోరుకుంటోందని లక్ష్మణ్ అన్నారు.

## హరీష్ మాటలు హాస్యాస్పదం

### గతంలో జరిగిన వాటికి ఏం సమాధానం చెబుతారు

### విప్ అడ్లూరి లక్ష్మణ్ ఘాటు విమర్శలు



**హైదరాబాద్, ప్రజానావ:** పార్టీ ఫిరాయింపులపై మాజీ మంత్రి హరీష్‌రావు సుద్దపూస కబుర్లు చెబుతున్నారని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపణలు చేశారు. తెలంగాణలో పదేళ్ల పాటు ప్రజా స్వామ్యాన్ని చెరపట్టి ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు నీతులు బోధిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన మామా అల్లుళ్లు ఇప్పుడు వేమన శతకాలు వ్లలె వేస్తున్నారని అడ్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా బేరసారాలు చేసిన హరీష్‌రావుకు ఇప్పుడు రాజ్యాంగం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. రాజ్ భవన్‌లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలతో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయించినప్పుడు రాజ్యాంగ స్ఫూర్తి ఎటు పోయిందని ప్రశ్నించారు. 'అప్రజాస్వామ్యం అంటు ఇప్పుడు గగ్గోలు పెడుతున్న హరీష్‌రావు... మీ మామ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంటే ఏం చేశావని అడ్లూరి లక్ష్మణ్ ప్రశ్నించారు. తెలంగాణలో ప్రతిపక్ష పార్టీల గొంతులు పిసుకుతుంటే చప్పట్లు కొట్టింది నువ్వు కాదా...? ప్రజాసంఘాలను కేసీఆర్ ఖతం చేస్తుంటే పక్కనుంచి నువ్వు చేసిన భజన ఎవరికి తెలియదనుకుంటున్నవా? అక్రమ కేసులు పెట్టి వేధిస్తుంటే వెకిలి నవ్వులు నవ్వింది నువ్వు కాదా హరీష్ రావు? సిగ్గు , లజ్జా లేకుండా పార్టీ ఫిరాయింపుల గురించి, కోర్టు తీర్పుల గురించి మాట్లాడుతావా... నీకు ఆత్మసాక్షి ఉందా..? వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్లు హరీష్‌రావు, బీఆర్ఎస్ నేతల తీరు ఉందని అడ్లూరి లక్ష్మణ్ మండిపడ్డారు. ఉప ఎన్నికలు వస్తాయని హరీష్‌రావు ఆనందపడుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా నీకు, నీ మామకు సిగ్గు రాలేదా..? మళ్లీ నీకు ఉప ఎన్నికలు కావాలా....? తెలంగాణ ప్రజలు మరోసారి కర్రు కాల్చి వాత పెడతరు జాగ్రత్త. పార్టీ ఫిరాయింపులపైన తెలంగాణ హైకోర్టు తీర్పును గౌరవిస్తాం. మా స్పీకర్ ఖచ్చితంగా నిర్ణయం తీసుకుంటారని మాజీ మంత్రి హరీష్‌రావుకు అడ్లూరి లక్ష్మణ్ వార్నింగ్ ఇచ్చారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన సిపి ఆనంద్

**హైదరాబాద్, ప్రజానావ:** హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన సీవి ఆనంద్ సిఎం రేవంత్ రెడ్డిని సోమవారం కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కలిశారు. బాధ్యతలు తీసుకునేముందు కలియడం విశేషం. ఇటీవలే ఆయన కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇంతకాలం ఎసిబి డిజిగా ఉన్నారు. గతంలోనూ హైదరాబాద్ సిపిగా పని చేశారు.



# సొసైటీలలో లేకున్నా ఇళ్ల స్థలాలు





- అర్హులైన జర్నలిస్టులకు తప్పక న్యాయం జరుగుతుంది
- స్పష్టం చేసిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, ప్రజానావ :**

ప్రభుత్వ నిబంధన మేరకు సొసైటీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్లస్థలం అందుతుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా నియామకమైన కలుకూరి రాములు పదవి బాధ్యతల స్వీకారోత్సవ కార్యక్రమాన్ని బషీర్ బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాములును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల గోస ముఖ్యమంత్రి చేతుల మీదుగా జవహార్ లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింత పత్రాలతో తీరిందన్నారు. ఇతర జర్నలిస్టులు ఎలాంటి అనుమానాలు అపోహలకు గురికావద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. కొందరు జర్నలిస్టులు తాము ఎలాంటి హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా లేమని తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అక్రిడికేషన్ లతో సంబంధం లేకుండా, సొసైటీలతో సంబంధం లేకుండా దరఖాస్తులు ప్రభుత్వం స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గతంలో జర్నలిస్టులకు జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్, గోపనపల్లిలలో ఇళ్ల స్థలాలు వచ్చాయన్న, అక్రిడేషన్ల సౌకర్యం వచ్చిందంటే అది కేవలం యూనియన్ చేసిన పోరాటాలె అని, ఇందుకు దేశోద్ధారక భవన్ వేదిక అని గతంలో చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రతి జర్నలిస్టు వృత్తి ధర్మాన్ని పెంపొందించుకుంటూ సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ మాట్లాడుతూ సంఘాన్ని మరింత పటిష్టం చేయాలన్న దృక్పథంతోనే ఎలక్ట్రానిక్ మీడియా విభాగానికి చెందిన రాములును ఉప ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తం గా పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను ఏకం చేసి త్వరలోనే ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ మీడియా సదస్సును నిర్వహిస్తామని తెలిపారు. సంఘంలో మహిళా జర్నలిస్టుల ప్రాధాన్యతను పెంపొందిం చేందుకు మహిళా విభాగాన్ని పటిష్టం చేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతంగా పోరాటాలు చేసేది తమ యూనియన్ నేనని ఆయన అన్నారు. హెచ్ యు జె అధ్యక్షులు శిగా శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజిద్, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, కార్యదర్శి యాదగిరి, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రవి కాంత్ రెడ్డి, హెచ్ యుజె ప్రధాన కార్యదర్శి షౌకత్, యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.ఎన్. హరి, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు గౌడ్, హరీష్ పాల్గొన్నారు.

# అత్యవసరమైతే నేరుగా నాకు ఫోన్ చేయండి

- పోషణలోపంతో జిల్లాలో ఏ ఒక్కరూ బాధపడొద్దు
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఎప్పటికప్పుడు చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితులను కనిపెట్టుకుంటూ ఉండాలని ఆదేశం



**సిరిసిల్ల, ప్రజానావ :**

జిల్లాలోని చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఒక్కరూ కూడా పోషణ లోపంతో బాధపడకూడదని, పోషణ లోపంతో బాధపడేవారికి పోషకాహారం, వైద్య సేవలు అందించాలని, అత్యవసరమైతే నేరుగా నాకు ఫోన్ చేయాలని అంగన్వాడీ సూపర్ వైజర్లను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పోషణమాసంలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవల తీరుపై జిల్లాలోని అంగన్వాడీ సూపర్ వైజర్లతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో అందిస్తున్న సేవల గురించి సూపర్ వైజర్లను అడిగి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ అంగన్వాడీ కేంద్రాన్ని సీడీపీఓ లు, సూపర్ వైజర్లు తప్పకుండా సందర్శించి, పర్యవేక్షించాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు, హై రిస్క్ కేసులను గుర్తించి, వారి ఆరోగ్య పరిస్థితి మెరుగు పడేలా పౌష్ఠికాహారంతో పాటు, మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే నాకు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ తన ఫోన్ నెంబర్ ను అంగన్వాడీ సూపర్ వైజర్లకు ఇచ్చారు. అంగన్వాడీ టీచర్, ఏఎన్ఎం, ఆశా లు తీవ్ర పోషణ లోపం, పోషణ లోపం, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి, వారి ఇంటికి స్వయంగా వెళ్లి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. ఈ శనివారం ఎనీమియా గురించి టెస్ట్, ట్రీట్,టాక్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వేములవాడ లోని ప్రాంతీయ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, మెటర్నల్ డెత్ కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉంటూ, మానవీయ కోణంలో స్పందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ గుర్తు చేశారు. సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి. లక్ష్మీరాజం, సీడీపీఓ లు సౌందర్య, సబిత, ఏసీడీపీఓ లు సుచరిత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

### గురుకులాలను తనిఖీ చేయండి

**సిరిసిల్ల, ప్రజానావ:** జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థ లను తనిఖీ చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రెసిడె న్షియల్ విద్యాసంస్థల్లో విద్య, మౌలిక వసతులు, తదితర అంశాల పరిశీలనకు కొత్తగా 21 మంది ప్రత్యేకాధికారులను నియమిస్తూ సోమ వారం కలె క్టర్ ఆదేశాలు జారీచేశారు. ఈ ప్రత్యేకాధికారులు విద్యాలయాలను తనిఖీ చేయడంతోపాటు ప్రతీ నెలలో ఒక రోజు రాత్రి బసచేయాలని ఆదేశిం చారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, సదుపాయాల గురించి తనిఖీ చేసిన అనంతరం నోడల్ అధికారి, జిల్లా విద్యాధికారి రమేశు క్మార్కు నివే దిక ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణకు అడుగులు

**శృంగేరి పీఠాధిపతి భారతీస్వామిని కలిసిన ప్రభుత్వ విప్ ఆది**



**వేములవాడ, ప్రజానావ:**

రాజన్న ఆలయ అభివృద్ధికి అడుగు లు శరవేగంగా పడుతున్నాయి. ఇప్పటికే భక్తులకు దర్శనం త్వరగా కల్పించేందుకు బ్రేక్ దర్శనాన్ని ప్రవేశపెట్టిన ఆలయ అధికారులు, ఆలయ విస్తర ణపై కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆల య ఈవో వినోద్రెడ్డి, ఇతర అధికారులతో కలిసి సోమవారం శృంగేరిపీఠానికి వెళ్లారు. పీఠాధిపతి విధుశేఖర భారతీ తీర్థస్వామిని కలిసి ఆలయ విస్త రణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై సలహాలు తీసుకున్నారు. ఆలయం విస్తరణ నమూనాలతో వెళ్లి, స్వామి వారి సలహాలకు అనుగుణంగా ఆగమశాస్త్రాన్ని అనుసరించి విస్తరణ చేపట్టేందుకు చర్చించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆహ్వానం మేరకు త్వరలోనే రాజన్న ఆలయాన్ని సందర్శించేందుకు వస్తానని భారతీతీర్థ స్వామి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పీఠంలోని శారదాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాదాయశాఖ స్థపతి శ్రీవల్లీనాయకం, శృంగేరి పీఠం తెలంగాణ బాధ్యు లు శ్రీరాధాకృష్ణ, రాజన్న ఆలయ ఈఈ రాజేశ్, ఆలయ ప్రధాన అర్చకులు నమలికొండ ఉమేశ్ శర్మ, చంద్రగిరి శరత్శర్మ, డీఈ రఘునందన్, అసిస్టెంట్ స్థపతి గణేశ్, ఇంజినీర్ అసిస్టెంట్ జి. అంజయ్య ఉన్నారు.

# రేకుర్తి ఐ హాస్పిటల్ విస్తరణకు ప్రణాళికలు రూపొందించండి


- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ప్రజానావ :**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆస్పత్రి ద్వారా పేదలకు అందిస్తున్న సేవలు భేష్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. లాభాలను ఆశిం చకుండా 36 ఏళ్లుగా ఉచితంగా ఆపరేషన్లు చేస్తుండటం గొప్ప విషయమని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరికీ ఈ ఆస్పత్రి సేవలు విస్తరించేలా ప్రణాళికలు రూపొందిం చాలని కోరారు. కేంద్ర ఆరోగ్యశాఖతో చర్చించి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. దీంతోపాటు ఎంపీ ల్యాడ్స్ నుంచి కొంత మేర నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కంటి దవాఖానా లో నూతనంగా ఏర్పాటు చేసిన అవుట్ పేషెంట్ (ఓపీ) వార్డును సోమవారం ఆయన ప్రారంభించారు. 1988లో ప్రారం భమైన ఈ ఆస్పత్రి ద్వారా ఇప్పటివరకు దాదాపు 7.50 లక్షల మందికి ఓపీ సేవలందించడం తోపాటు 1.73 లక్షల మందికి కంటి ఆపరేషన్లు చేశారని లయన్స్ క్లబ్ చైర్మన్ కొండా వేణుమూర్తి మంత్రికి వవరించారు. దవాఖానాలో లాసిక్ మెషినరీ అవసరం ఉందని, రూ.3.5 కోట్లు కావాలని, సహాయం అందించాలని కోరారు. స్పం దించిన ఆయన తనవంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఛైర్మన్ వేణుమూర్తితోపాటు వైస్ ఛైర్మన్ చిదుర సురేశ్, కార్యదర్శి ప్రకాశ్ హెల్లా, కోశాధికారి బొమ్మ పవన్ కుమార్, డాక్టర్ మురలీధర్ రావు, కోల అన్నారెడ్డి, ముక్క శరత్ క్రిష్ణ, మ్యాడం శివకాంత్, లంబు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే





**వేములవాడ, ప్రజానావ :**

ప్రభుత్వం విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. రాజన్న కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు సత్కరించి ప్రసాదం అందజేశారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు అన్నారం శ్రీనివాస్, తోట రాజు, దూలం భూమేష్, రెగ్జిన్ శ్రీనివాస్, గుర్రం తిరుపతి, పోతుగంటి వెంకన్న, నక్క సాయి, మద్రిపల్లి రాజు, ఇన్నారం సాగర్, తదితరులు ఉన్నారు.

**రాజన్నను దర్శించుకున్న కామారెడ్డి ఎమ్మెల్యే**

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకరమణారెడ్డి దంపతులు రాజన్నను దర్శించుకున్నారు. స్వామి వారికి కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఎమ్మెల్యేను సత్కరించి, స్వామివారి ప్రసాదం అందజేశారు. వీరి వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకుడు అశోక్, ఎడ్ల శివ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఉన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**



**ఓదెల, ప్రజానావ :**

ఓదెల మండల కేంద్రంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పరిసరాలను పరిశీలించి మౌలిక సౌకర్యాల కల్పన కోసం అధికారులు అంచన వేసి త్వరగా నివేదికను అందించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఓదెల మండలంలో సోమవారం పర్యటించారు.

ఓదెల రైతు వేదికను సందర్శించారు. రైతు రుణమాఫీ కానీ వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ సెంటర్ ని వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్.ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇండ్ల విషయంలో ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటిలలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చామని గుర్తు చేశారు. అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. మరికొన్ని పనులు పెండింగ్లో ఉన్నాయని అని వాటిని త్వరగా పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు

**హైదరాబాద్, ప్రజానావ :**

హైదరాబాద్ మహాత్మాబాపు రావు పూలే ప్రజా భవన్ లో మంగళవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని బుధవారానికి వాయిదా వేశామని నోడల్ అధికారి దివ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం సమావేశాలు జరుగుతున్నందున మంగళవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేసినట్టు వివరించారు. ఈ మార్పును గమనించి సహకరించాలని కోరారు.

# గ్రీవెన్స్ డేతో బాధితులకు సత్వర న్యాయం

- రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్
- 16 ఫిర్యాదులు స్వీకరణ



**రాజన్న సిరిసిల్ల, ప్రజానావ :**

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారంఉదయం10 నుండి 3 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నా మని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 16 ఫిర్యా దులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షిం చుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరి ష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివి





**రాజన్న సిరిసిల్ల, ప్రజానావ :**

నారాయణరావు సేవలు విశిష్టమైనవి అని కలెక్టర్ సందీప్కుమార్ ఝా కొనియాడారు. కాళోజీ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. కలెక్టరేట్లోని క్రీడలశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కాళోజీ జయంతి వేడుకలకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జెడ్పీ సీఈవో వినోద్, డీవైఎస్వో రాములు పాల్గొన్నారు. ఎస్పీ ఆఫీస్లో ఎస్పీ అఖిల్ మహాజన్ నివాళి అర్పించారు. స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మురలీకృష్ణ, ఆర్ఐలు యాదగిరి, మధుకర్, రమేశ్, ఆర్ఎస్ఐ పోలీస్ కార్యాలయం సిబ్బంది పాల్గొ న్నారు.

**వేములవాడ, ప్రజానావ :** ప్రజాకవి కాళోజీ నారాయణ రావుజయంతి సందర్భంగా వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, కమిషనర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జోగిని శంకర్, శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**సిరిసిల్ల, ప్రజానావ :** తెలంగాణ ప్రభుత్వం, జిల్లా యువజన, క్రీడల శాఖ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కాళోజి జీవితం సాహిత్యం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎల్. శారదా తెలుగు ఉపాధ్యాయులు నరేందర్,సతీష్ బాబు యెలగొండ రవి పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

**రాజన్న సిరిసిల్ల, ప్రజానావ :**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు, వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబం ధిత ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికా రులను ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడి టోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమా ర్ ఝా, అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి వినతు లు స్వీకరించారు. దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 57, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 7, ఎస్డిసీ 4, ఉపాధి కల్పన శాఖకు 4, డీపీఓ కార్యాలయానికి 4, వ్యవసాయ శాఖ 3, సర్వే కార్యాలయానికి 3, డీడ బ్ల్యూఓ 3, డీఎస్సీడీఓ 2, సెస్ 2, డీబీసీ డీఓ, ఈడీఎం, ఎక్సైజ్, హ్యాండ్లూమ్స్, డీసీఎస్ఓ, ఇల్లంతకుంట, బోయినిపల్లి, తంగళ్ళపల్లి ఎంపీడీఓ కార్యాలయాలకు ఒకటి చొప్పున మొత్తం 97 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు





## పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

**కాగజ్ నగర్, ప్రజానావ:** ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్ - ధనలక్ష్మి దంపతుల ను కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్-నాగరాణి దంపతులు, గౌరవ అధ్యక్షుడు గడదాసు నారాయణ ఘనంగా సన్మానించారు. సోమవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పలు విషయాలపై చర్చించారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల లక్ష్యాలను సమన్వయంతో పూర్తి చేయాలి

### అధికారులకు ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచన



**ఆసిఫాబాద్, ప్రజానావ:** అభివృద్ధి, సంక్షేమ పథకాల లక్ష్యాలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకే శ్వర్ రావుతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభి వృద్ధి పథకాల లక్ష్యాల సాధనలో అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. కాగజ్ నగర్ డివిజన్‌కు సబ్ కలెక్టర్‌ను నియమించినందున డివిజన్ లో జరిగే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులలో అధికారులు తమ వంతు సహకారం అందిం చాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని గ్రామపంచాయతీ లలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, మంచినీటి బావులు, నీటి ట్యాంకులలో క్లోరినేషన్ చేయాలని తెలిపారు. గ్రామాలలో గ్రామాలలో విష జ్వరాల నియంత్రణపై పాటించ వలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అనుమానితుల నుండి రక్త నమూనాలు సేకరించి అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలను సందర్శించి సమ స్యలను గుర్తించి పరిష్కారం దిశగా అవసరమైన చర్యలు చేపట్టా లని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం పరిస్థితిని పర్యవే క్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో ముందుకు తీసుకువెళ్లాలని, జిల్లా అభి వృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలు చెల్లించాలి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టీ దివాకర్



**ఆసిఫాబాద్, ప్రజానావ:** ఆసిఫాబాద్ సీహెచ్‌సీ హాస్పిటల్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్‌లో ఉ న్న మూడు నెలల వేతనాలతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి ఇతర సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టీ దివాకర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలు, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నెలకు రూ.12,093 చెల్లించాల్సి ఉన్నా, తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 3 నెలల నుంచి కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ ఆస్పత్రి ఉన్నతాధికారులతో కుమ్మక్కై పారిశుధ్య కార్మికులకు తక్కువ జీతం ఇస్తున్నారని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మల్లేశు, సత్తర్, మురళి, గుణవంతరావ్, మమత తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి : ఎమ్మార్వో



**బెజ్జూర్, ప్రజానావ:** గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మార్వో భూమేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ, గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిమజ్జన కార్యక్రమం ఒకేసారి రావడంతో ప్రజలందరూ సహకరించాలని అన్నారు. మిలాద్ ఉన్ నబీని గణేష్ నిమజ్జనం అనంతరం నిర్వహించుకుంటామని ముస్లిం పెద్దలు తహసీల్దార్‌కు తెలిపారు. అదేవిధంగా గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జన సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసు వారికి సహకరిస్తూ సలహా సూచనలతో నిమజ్జనం కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తుకారాం, గోల్కొండ మసీదు కమిటీ అధ్యక్షుడు అమీరుద్దీన్, రంగనాయక ఆలయ కమిటీ అధ్యక్షుడు తంగడపల్లి మహేష్, తెలంగాణ జావిద్, అబ్దుల్ హకీమ్, రామగిరి శ్రీనివాస్, బెనికి దామోదర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పారుడు వ్యాధి నివారణ టీకాల శిబిరాలు




**నేరడిగొండ, ప్రజానావ:** వర్షాకాలం దృష్ట్యా మేకలు, గొర్లకు సోకే పారుడు వ్యాధి నివారణ టీకాల శిబిరాలు మండలంలో కొనసాగుతున్నాయి. సోమవారం మండలంలోని రాజుర, బుద్దికొండ గ్రామాల్లో పశు వైద్య సిబ్బంది మూగ జీవాలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు జీవన్ రాథోడ్, సుశీల్ మాట్లాడుతూ రెండు గ్రామాల్లో మొత్తం 494 జీవాలకు టీకాలు వేసినట్లు తెలిపారు. జీవాలకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉ ండాలని అన్నారు. ఈ శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి

# పరిష్కారం దిశగా చర్యలు

### ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, ప్రజానావ:** ప్రజావాణిలో వచ్చే అర్జీదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. బెజ్జూర్ మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన చౌదరి సురేష్ తాను బెజ్జూర్ ప్రాథమిక సహకార సంఘంలో రుణం పొందకపోయిన తీసుకున్నట్లుగా చూపుతుందని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరారు. కౌటాల మండలం వీరవెల్లి గ్రామానికి చెందిన దహగాంకార్ హీరామన్ తన తండ్రి పేరిట గల భూమిని తన పేరిట విరాసత్ చేయాలని దరఖాస్తు అందజేశారు. చింతలమానేపల్లి మండలం రుద్రపూర్ గ్రామానికి చెందిన దుర్గం శంకర్ తాను బెజ్జూర్ సహకార బ్యాంకులో రుణం పొందకపోయిన తీసుకున్నట్లుగా చూపుతోందని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరాడు. బెజ్జూర్ మండలం ముంజంపల్లి గ్రామానికి చెందిన నికాడి లక్ష్మీబాయి తనకు వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్ లైన్ లో నమోదు చేసి నూతన వాసు పుస్తకం మంజూరు చేయాలని అర్జీ ఇచ్చాడు. కాగజ్ నగర్ మండలం బోడపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో 55 కుటుంబాలు ఇండ్లు నిర్మించుకొని ఉన్నామని, కొందరు ఆ భూమిని అక్రమంగా పట్టా చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని దరఖాస్తు ఇచ్చారు. కాగజ్ నగర్ మండలం బోడేపల్లి గ్రామానికి చెందిన గడిల మల్లయ్య, గడిల శంకర్ తమ తల్లి పేరుతో ఉన్న భూమిని ఇతరులు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం పులికుంట గ్రామానికి చెందిన మొడెం సుజాత జాతీయ రహదారి నిర్మాణంలో తనకు రావలసిన నష్టపరిహారాన్ని వేరొకరు అక్రమంగా పొందారని, ఈ విషయమై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. తిర్యాణి మండలం గంభీరావుపేట గ్రామానికి చెందిన పబ్బాల బాపు తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బీసీ కమిషన్ చైర్మన్‌గా మాజీ పీసీసీ జనరల్ సెక్రెటరీ గోపిశెట్టి నిరంజన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మంగళారపు లక్ష్మణ్ శుభాకాంక్షలు చెప్పి, శాలువతో సత్కరించారు.

– ఖైరతాబాద్, ప్రజానావ



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్‌ను సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కార్పొరేటర్ విజయారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు చెప్పి, శాలువతో సన్మానించారు.

– ఖైరతాబాద్, ప్రజానావ

## ఘనంగా కాళోజీ జయంతి

**నేరడిగొండ, ప్రజానావ:** స్వాతంత్ర సమర యోధుడు కాళోజీ నారాయణ జయంతిని మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎంఏ కలీం కాళోజీ నారాయణ చిత్రపటానికి పూలమాల ఘన నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శబానా తరన్నుమ్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు కాళోజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం కళాశాలలో తెలుగు బోధించే అధ్యాపకులు నాగరావును సన్మానించారు.

## మండపాల వద్ద అందుబాటులో ఉండాలి



**తాండూర్, ప్రజానావ:** గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు నిరంతరం అందుబాటులో ఉండాలని, గణేష్ నవరాత్రి ఉ త్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలను తనిఖీ చేసి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు పూజా కార్యక్రమాలను అనుమతులకు లోబడి నిర్ణీత సమయంలో నిర్వహించుకోవాలన్నారు. అదేవిధంగా మండపాల వద్ద ఇతరులకు ఇబ్బంది కలిగేలా వ్యవహరించొద్దని, విద్యుద్దీకరణ జాగ్రత్తగా చేయాలన్నారు. మండపాల వద్ద సాధ్యమైనంత వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, తమ సిబ్బంది 24 గంటల పాటు అన్ని మండపాలను పర్యవేక్షిస్తూ పెట్రోలింగ్ చేస్తారని చెప్పారు. మండపాల వద్ద భక్తికి సంబంధించిన పాటలే ఉండాలి తప్ప ఇతర మతాల వారిని ఇతర వ్యక్తులను ఇబ్బంది పెట్టేలా, కించపరిచేలా ఉం డకూడదన్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలు ముగిసేంతవరకు ప్రతి ఒక్కరూ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎలాంటి గొడవలు జరగకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు వారికి సహకరించాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎక్కడైనా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే డయల్ 100 లేదా 8712656575కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, వెంటనే తమ సిబ్బంది అందుబాటులోకి వస్తారని చెప్పారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగిసేంతవరకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని, తాము చెప్పే సూచనలు పాటించాలని, పోలీసు శాఖ వారి తరపున విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు.

## 28న జాతీయ లోక్‌అదాలత్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్

**ఆసిఫాబాద్, ప్రజానావ:** జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు భవన సముదా యంలో ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గాన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లోక్ అదాలత్ లో క్రిమినల్, ఆబ్కారీ, సివిల్, కుటుంబ సంబంధిత, ఎన్ఐ యాక్ట్ తదితర న్యాయస్థాన సంబంధిత కేసులను పరిష్కరిస్తారన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్, సీనియర్ సివిల్ జడ్జ్ కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కే యువరాజా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జే అనంతలక్ష్మి న్యాయాధికారులుగా వ్యవహరిస్తారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

## కోలం కులస్తులకు ఆధార్, ఓటరు కార్డు, బ్యాంకు ఖాతాలు



**తాండూర్, ప్రజానావ:** మంచిర్యాల కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం రేచిని గ్రామపంచాయతీలోని రైతు వేదికలో తోటి, కోలం కులస్తులకు ప్రధానమంత్రి జాతీయ జన ఆదివాసి న్యాయమహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొత్తగా ఆధార్, ఓటర్ కార్డులు, బ్యాంకు ఖాతాలు ఇచ్చారు. అలాగే రుణమాఫీ దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏఈవో ధనలక్ష్మి, వైద్య సిబ్బంది, అంగన్ వాడీ టీచర్లు, ప్రజలు పాల్గొన్నారు.




### జర ఇదర్ భి దేఖో

# కలెక్టర్ సాబ్!

## డాక్టర్ రాడు.. వైద్యం చేయడు..

### ఎప్పుడు చూసినా ఆయుర్వేద వైద్యాశాల బంద్

నేరడిగొండ, ప్రజానావ: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఒక పక్క కృషి చేస్తుంటే, మరో పక్క ఆయుర్వేద వైద్యశాల వైద్యుడు తన ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని వాంకిడి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాశాల ఎప్పుడు చూసినా తాళం వేసి ఉంటుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఎవరికీ వైద్యం చేస్తున్నారో కూడా తెలియడం లేదని స్థానికులు అంటున్నారు. వైద్యుడు సకాలంలో అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని కోరుతున్నారు.

# గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### ఆదిలాబాద్ఎస్పీ గౌష్ ఆలం



**ఆదిలాబాద్, ప్రజానావ:** జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణ నిర్వహించుకోవాలని ఆదిలాబాద్ఎస్పీ గౌష్ ఆలం కోరారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని స్థానిక సెంట్రల్ గార్డెన్‌లో హిందూ ఉత్సవ సభ్యులు, గణపతి నవరాత్రి ఉత్సవ మండప సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దానిని ప్రతి ఒక్కరూ కృతనిశ్చయంతో కొనసాగించాలని తెలిపారు. గణపతి మండప సభ్యులకు కొన్ని సూచనలు చేస్తూ, గణపతి మండపాల వద్ద 24 గంటలు సభ్యులు ఉండేలా చూసుకోవాలన్నారు. వీలైతే గణపతి మండపాల వద్ద రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద రాత్రి సమయాల్లో జంతువులు ప్రవేశించకుండా అడ్డును ఏర్పాటు చేయాలని చెప్పారు. అగ్ని ప్రమాదం సంభవిస్తే ముందస్తు జాగ్రత్త చర్యల్లో తగినంత నీరు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు 11 సెక్టర్లుగా విభజించి ప్రతి సెక్టార్‌కు ఎస్సై స్థాయి అధికారిని నియమించినట్టు చెప్పారు. పట్టణంలో నాలుగు క్లస్టర్లను ఏర్పాటు చేసి, ప్రతి క్లస్టర్‌కు సీఐ స్థాయి అధికారిని నియమించి, డీఎస్పీలు, అదనపు ఎస్పీ, ఎస్పీల ప్రత్యేక పర్యవేక్షణతో ప్రతిరోజు గస్తీని నిర్వహిస్తారని పేర్కొన్నారు. అదనంగా 12 ఫుట్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్టు పేర్కొన్నారు. పట్టణంలో ప్రత్యేకంగా ముఖ్యమైన ప్రదేశాల్లో పికెట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు వివరించారు. నిమర్జనం సమయంలో ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకోనున్నట్టు చెప్పారు. ప్రజలందరూ సంయమనం పాటిస్తూ పుకార్లను నమ్మవద్దని సూచించారు. పోలీసుల చర్యలు తీసుకునే అంతవరకు సంయమనం పాటించాలని, ఎలాంటి సమాచారాన్ని అయినా జిల్లా పోలీసు యంత్రాంగానికి అందజేయాలని, జిల్లా పోలీసు యంత్రాంగం తగిన చర్యలను తీసుకుంటుందని సూచించారు. అత్యవసరమైన సమయాలలో స్పందించేందుకు ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు సమాచారం అందించేవారు 8712659906 ఈ నెంబరుకు తెలియజేయాలన్నారు. గణపతి నిమజ్జన ప్రదేశాల మధ్య ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డీజేలకు అనుమతి లేదని తెలిపారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా నిమజ్జనం నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్స్ బీ సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు సునీల్ కుమార్, కరుణాకర్, ఫణీధర్, ప్రణయ్ కుమార్, శ్రీనివాస్, ఎస్సైలు ముజాహిద్, విష్ణువర్ధన్, హిందూ ఉత్సవ సభ్యులు బొంపల్లి హనుమండ్లు, సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు ప్రమోద్ కుమార్ కత్రి, పెద్దలు కమల్ కిషోర్ అగర్వాల్, గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు

**నేరడిగొండ, ప్రజానావ:** రైతులు తమ పొలాల్లో గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బోథ్ సీఐ రమేష్ హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం గోకొండ, దాబాడి గ్రామ శివారులో ఉన్న చేనులో గంజాయి సాగు చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ మేరకు సోమవారం బోథ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గంజాయి సాగు చేస్తే పదేండ్ల జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. రైతులు గంజాయి సాగు చేయొద్దని సూచించారు. అలాగే రైతులు తమ పంటలను రక్షించుకోవడానికి కరెంటు తీగలను ఉపయోగించడంతో మూగజీవాలు మృత్యుబారిన పడుతున్నాయన్నారు. రైతులు ఎవరైనా పొలాలకు కరెంటు తీగలు పెడితే, శిక్షార్హులు అవుతారని తెలిపారు. తమ పంట పొలాలను కాపాడుకోవడానికి కరెంటు తీగలకు బదులు సోలార్ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.



## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

### ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం ■ ఏఎస్సై కుటుంబానికి పోలీస్‌బ్యాచ్‌మిత్రుల సాయం

**ఆదిలాబాద్, ప్రజానావ:** బాధిత కుటుంబాల సభ్యులకు అండగా ఉంటామని ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. లింగాపూర్ పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్సై నైతం నారాయణ జూలై 11న అనారోగ్యంతో మృతి చెందగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా 1989 పోలీసు బ్యాచ్‌మిత్రులు బాధిత కుటుంబానికి రూ.50 వేల చెక్కులను ఎస్పీ చేతుల మీదుగా సోమవారం ఎస్పీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ఎలాంటి సహాయ సహకారమైనా అందజేస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలను వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోర్టు లైజన్ అధికారులు సయ్యద్ తాజుద్దీన్, ఈశ్వర్ సింగ్, రాఘువేంద్ర, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, ఏఎస్సై సుభాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఇచ్చోడ బస్టాండ్..

# బురద బురద

ఇచ్చోడ, ప్రజానావ: ఇచ్చోడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్‌బురదమయంగా మారింది. అసలే బస్టాండ్ ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ తాత్కాలిక బస్టాండ్ మరింత ఇబ్బందికరంగా మారింది. బురదలోంచే వెళ్లి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయమై అనేక మార్లు అధికారులకు విన్నవించినా, పట్టించుకోవడంలేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని, బస్టాండ్‌ను బాగు చేయాలని కోరుతున్నారు.

### అసత్య ప్రచారాలు, విద్వేషాలు సృష్టిస్తే

## కఠిన చర్యలు తప్పవు

### కాగజ్‌నగర్ సీఐ శంకరయ్య హెచ్చరిక




**కాగజ్‌నగర్, ప్రజానావ:** ఇటీవల జరిగిన జైనూర్ ఘటనపై అసత్య ప్రచారాలు, మతాల మధ్య విద్వేషాలు, విభేదాలను సృష్టించేలా సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని కాగజ్‌నగర్ సీఐ శంకరయ్య హెచ్చరించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జైనూర్ అల్లర్లకు సంబంధించిన వార్తలు, వీడియోలు, సోషల్ మీడియా వేదికగా ఏ వర్గం వారైనా తప్పుడు పోస్టులు పెడుతూ అసత్య ప్రచారాలు, అవాస్తవాలు, లేదా వ్యక్తిగత దూషణలు చేసేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజల్లో ఆందోళన కలిగించేలా సున్నితమైన అంశాల్లో సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేసే వారిపై, షేర్ చేసే వారిపై, ఆయా గ్రూప్ అడ్మిన్లపై నిఘా ఉంచామని సీఐ తెలిపారు. ఫేక్ పోస్టులను ప్రజలు నమ్మవద్దని సీఐ విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియాలో పోస్టులను, ఫొటోలు, వీడియోలను, వాట్సాప్ స్టేటస్ ద్వారా ఇతరులను, లేదా ఇతర మతాలను కించపరిచినా, లేదా ఇతరుల వ్యాఖ్యలను షేర్ చేసే ముందు పరిశీలన చేయాలని అన్నారు. అది నిజమో కాదో నిర్ధారణ చేసుకోవాలని, వివాదాస్పదమైన పోస్టులకు దూరంగా ఉండాలని, గ్రూప్ అడ్మిన్ పోస్టును కూడా పరిశీలించాలని సూచించారు. సోషల్ మీడియాను పోలీస్ శాఖ ప్రతిరోజు పరిశీలిస్తున్నదని, ప్రతి ఒక్కరూ పోస్ట్ చేసే ముందు ఆలోచించి పోస్ట్ చేయాలన్నారు. లేని పక్షంలో వారిపైన, గ్రూప్ అడ్మిన్లపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని సీఐ శంకరయ్య హెచ్చరించారు.

## పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహించవద్దు

**తాండూర్, ప్రజానావ:** మండలంలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం చేయొద్దని ఎంపీఓ అనిల్‌కుమార్ సూచించారు. సోమవారం తాండూర్, కాసిపేట, అచలాపూర్ గ్రామ పంచాయతీలను ఎంపీవో సందర్శించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు, తాగునీటి పైప్‌లైన్ లీకేజీలను పరిశీలించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, నీరు నిల్వ లేకుండా చూడాలని, దోమలు ఈగలు ద్వారా ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నందున ఫాగింగ్ చేయించాలని సూచించారు. అధిక వర్షాలు కురుస్తున్నందున ప్రజలు ఎవరు కూడా చెరువుల వైపు వెళ్లకుండా ఇంట్లోనే ఉండేలా చూడాలని, అత్యవసరం అయితే తప్పా, ప్రజలు బయటికి రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు దివాకర్, భీమయ్య, కల్పన, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులకు పాల్గొన్నారు.







# జపాన్‌పై భారత హాకీ జట్టు విజయం

**హులున్బ్యూర్ (చైనా):** పురుషుల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో జపాన్‌పై డిఫెండింగ్ ఛాంపియన్స్ భారత్.. 5-1 తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ ఆల్ రౌండ్ ప్రదర్శనను కనబరిచింది. సుఖ్‌జీత్ రెండు గోల్స్ చేసి విజయాన్ని అందించాడు. మరోవైపు.. అభిషేక్ మూడో గోల్స్ చేయగా.. సంజయ్, ఉత్తమ్ సింగ్ అద్భుత ప్రదర్శన కనబరిచారు. జపాన్ 41వ నిమిషంలో మట్సుమోటో కజుమాసా గోల్ చేసినప్పటికీ భారత్ ను ఓడించలేకపోయా డు. మరోవైపు.. భారత్ తన తొలి మ్యాచ్‌లో చైనాను 3-0తో ఓడించింది. కాగా.. హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని జట్టు బుధవారం చివరి ఎడిషన్ రన్నరప్ మలేషియాతో తలపడనుంది. మ్యాచ్ రెండో నిమిషంలోనే సుఖ్‌జీత్ చేసిన అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో భారత్ ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత.. అభిషేక్ చేసిన గోల్ వల్ల భారత్ ఆధిక్యాన్ని 2-0కి పెంచింది. రెండో క్వార్టర్‌లోనూ భారత్ అటాక్ కొనసాగింది. 17వ నిమిషంలో సంజయ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచాడు. హాఫ్ టైమ్‌లో భారత్ 3-0 ఆధిక్యంతో ఉండగా.. సెకండాఫ్?లో జపాన్ పునరాగమనం చేసేందుకు ప్రయత్నించారు. కానీ.. భారత ఆటగాళ్లు అద్భుతంగా ఆడారు. 60వ నిమిషంలో సుఖ్‌జీత్ మరో గోల్ చేసి మ్యాచ్‌ను అద్భుతంగా ముగించాడు. దీంతో.. భారత్ 5-1 తేడాతో గెలుపొందింది.

## అలా చెయ్.. ఇలా చెయ్‌మని చెబితే నచ్చదు: పంత్

**న్యూఢిల్లీ:** తనకు ఎవరైనా ఇలా చేయాలి, అలా చెయ్‌మని చెబితే పెద్దగా నచ్చదని టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ తెలిపాడు. తనకే స్వేచ్ఛగా ఆడే అవకాశం ఇస్తే మంచి ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తా అని చెప్పాడు. ఆస్ట్రేలియా పర్యటనలో తాను ఆఫ్ స్పిన్నర్లను ఎదుర్కొనడంలో కాస్త తడబాటుకు గురయ్యానని, ఆ సమయంలో అప్పటి కోచ్ రవిశాస్త్రి కీలక సూచనలు ఇచ్చాడని పంత్ పేర్కొన్నాడు. పంత్ చివరిసారిగా 2022లో టెస్టు మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దాదాపుగా 18 నెలలు ఆటకు దూరమై కోలుకొని టీ20 ప్రపంచకప్ 2024లో ఆడాడు. ప్రస్తుతం దులీప్ ట్రోఫీ 2024లో రిషబ్ పంత్ ఆడుతున్నాడు. ఇండియా-బికి ఆడుతున్న పంత్.. ఇండియా-ఎపై అర్ధ శతకం చేశాడు. బంగ్లాదేశ్‌తో తొలి టెస్టుకు బీసీసీఐ జట్టును ప్రకటించగా.. అందులో చోటు దక్కించుకుని సుదీర్ఘ ఫార్మాట్‌లోకి పునరాగమనం చేశాడు. బంగ్లాదేశ్ సిరీస్ అనంతరం జరిగే న్యూజీలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌లలో కీలకంగా మారతాడని అందరూ భావిస్తున్నారు. గతంలో ఆస్ట్రేలియా గడ్డపై బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని భారత్ దక్కించుకోవడంలో పంత్ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. 'మాజీ కోచ్ రవిశాస్త్రితో నాకు మంచి అనుబంధం ఉంది. మైదానంలో నాకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాడు. అలా చెయ్, ఇలా చెయ్‌మని చెబితే నాకు నచ్చదు. నాకే ఆడే అవకాశం ఇస్తే మంచి ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తా. ఆస్ట్రేలియా పర్యటనలో నేను ఆఫ్ స్పిన్నర్లను ఎదుర్కొనడంలో తడబడ్డాను. ఆ సమయంలో రవిశాస్త్రి న వద్దకు వచ్చి.. ఆఫ్ స్పిన్నర్లను ఎలా ఎదుర్కోవాలనుకుంటున్నావని అడిగాడు. నేను కూడా వారిలా ఆడితే బాగుంటుందని చెప్పా. నువ్వు రివర్స్ స్వీప్ ఆడు, ఆఫ్ స్పిన్నర్లను అడ్డుకోవడానికి ఇదొక అస్త్రం,. టెస్టు క్రికెట్‌లో నీకు పనికొస్తుందని సూచించాడు. అప్పట్నుంచి ఎక్కువగా రివర్స్ స్వీప్ ఆడాను' అని పంత్ చెప్పాడు.



# కోహ్లీ నా ఫేవరేట్ క్రికెటర్: స్మృతి మంధాన

**ముంబై:** టీమిండియా మహిళా స్టార్ ప్లేయర్ స్మృతి మంధాన తన ఫేవరేట్ క్రికెటర్ ఎవరో చెప్పారు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తనకు ఫేవరేట్ బ్యాటర్ అని తెలిపారు. తాజాగా స్టార్ స్పోర్ట్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. కోహ్లీని తాను కలిశానని, అతడి నుంచి కొన్ని సూచనలు తీసుకున్నానని వెల్లడించారు. కోహ్లీ, స్మృతిలు ఐపీఎల్ ఆర్సీబీకి ఆడుతున్న విషయం తెలిసిందే. టీమిండియా స్టార్స్ సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ, రోహిత్ శర్మలను కాదని కోహ్లీని స్మృతి మంధాన ఎంచుకున్నారు. తాజాగా స్టార్ స్పోర్ట్స్ ఇంటర్వ్యూలో స్మృతి మంధాన పాల్గొనగా.. ఫేవరేట్ క్రికెటర్ ఎవరు? అనే ప్రశ్న ఎదురైంది. 'విరాట్ కోహ్లీ నా ఫేవరేట్ క్రికెటర్. కోహ్లీని నేను కలిసినపుడు అతడి బ్యాటింగ్, మైండ్ సెట్ గురించి అడిగాను. బ్యాటింగ్‌కు వెళ్లినప్పుడు ఏమి ఆలోచిస్తారు?, మీపై ఉండే ఒత్తిడిని ఎలా అధిగమిస్తారు? అని అడిగా. అంచనాల గురించి అస్సలు పట్టించుకోనని, జట్టుకు ఏం కావాలో దాని గురించే ఆలోచిస్తానని విరాట్ నాతొ చెప్పాడు. అది విన్న తర్వాత నా మైండ్‌సెట్ పూర్తిగా మారిపోయింది' అని స్మృతి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం స్మృతి మంధాన టీ20 ప్రపంచకప్‌కు సిద్ధమవుతున్నారు. రేపటి నుంచి ఎన్సీఏలో భారత జట్టు 10 రోజుల శిక్షణ శిబిరం మొదలుకానుంది. యూఏఈ వేదికగా అక్టోబర్ 3 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. గ్రూప్-ఏలో ఉన్న భారత్.. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక జట్లతో తలపడనుంది. అక్టోబర్ 4న న్యూజిలాండ్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడుతుంది. అక్టోబర్ 6న పాకిస్థాన్‌తో, అక్టోబర్ 9న శ్రీలంకతో, అక్టోబర్ 13న ఆస్ట్రేలియాతో టీమిండియా తలపడనుంది. గ్రూప్ దశలో టాప్ 2లో నిలిచిన జట్లు సెమీస్ ఆడతాయి.





# చెన్నై టెస్టులో పడిక్కల్‌కు దక్కని చోటు

**ముంబై:** బంగ్లాదేశ్‌తో సెప్టెంబర్ 19 నుంచి జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్ కోసం 16 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ప్రకటించింది. బంగ్లాదేశ్‌తో చెన్నై టెస్టుకు సెలక్షన్ కమిటీ బలమైన జట్టును ఎంపిక చేసింది. ఇందులో ఒకరిద్దరు ఆటగాళ్లు తప్ప ఆశ్చర్యకరమైన పేర్లు లేవు. రోహిత్ శర్మ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. రిషబ్ పంత్ కూడా టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చాడు. జస్ప్రీత్ బుమ్రా కూడా యాక్షన్‌లో కనిపించనున్నాడు. అదే సమయంలో, ఈ సంవత్సరం ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో, కొంతమంది ఆటగాళ్లకు అరంగేట్రం చేసే అవకాశం కూడా లభించింది. అందులో సర్ఫరాజ్ ఖాన్, ఆకాష్ దీప్ తమ స్థానాలను నిలబెట్టుకోవడంలో విజయం సాధించారు. దులీప్ ట్రోఫీ మొదటి రౌండ్‌లో ఆకాష్ ప్రాణాంతకంగా బౌలింగ్ చేసి దానికి ప్రతిఫలం అందుకున్నాడు. అదే సమయంలో ఆస్ట్రేలియా టూర్‌కు లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ కోసం వెతుకులాట మొదలైంది. అందుకే తొలిసారిగా యశ్ దయాల్‌కు అవకాశం దక్కింది. టీమ్ ఇండియా జట్టు చాలా బ్యాలెన్స్‌గా కనిపిస్తోంది. కానీ, కొంతమంది ఆటగాళ్లు దురదృష్టవశాత్తు చోటు దక్కించుకోలేకపోయారు. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ దేవదత్ పడిక్కల్ ఈ ఏడాది ధర్మశాలలో ఇంగ్లాండ్‌తో తన టెస్ట్ కెరీర్‌ను ప్రారంభించాడు.

అరంగేట్రం టెస్టులో పడిక్కల్‌కు ఒక్క ఇన్నింగ్స్ మాత్రమే ఆడే అవకాశం లభించింది. అతను అర్ధ సెంచరీ సహాయంతో 65 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. అదే సమయంలో, దులీప్ ట్రోఫీలో ఇండియా సితో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవడంలో విఫలమైన అతను రెండో ఇన్నింగ్స్‌లో 56 పరుగుల ఇన్నింగ్స్‌ను సాధించాడు. ఇదిలావుండగా, చెన్నై టెస్టులో పడిక్కల్‌కు జట్టులో చోటు దక్కలేదు. టీమిండియా తరపున మూడు ఫార్మాట్లలో ఆడిన ముఖేష్ కుమార్ బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టుకు కూడా చోటు దక్కించుకోలేకపోయాడు. ప్లేయింగ్ 11లో అవకాశం రాకపోయినా కచ్చితంగా జట్టులోకి ఎంపికవుతాడని అనుకున్నారు. కానీ, అది జరగలేదు. దులీప్ ట్రోఫీలో ముఖేష్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 5 వికెట్లు పడగొట్టాడు. దులీప్ ట్రోఫీ తొలి రౌండ్‌లో అలజడి సృష్టించిన ప్లేయర్లలో ముషీర్ ఖాన్ ప్రముఖంగా వినిపిస్తోంది. ఇండియా బి తరపున ఆడుతున్న 19 ఏళ్ల ఆటగాడు భారత్ ఏపై 181 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఇటువంటి పరిస్థితిలో, పేలవమైన ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న కేఎల్ రాహుల్ స్థానంలో ముషీర్‌ను విశ్వసించవచ్చని భావించారు. కానీ, సెలెక్టర్లు అతనిని పట్టించుకోలేదు.

# కోహ్లీ, రూట్ కంటే.. కేన్ విలియమ్సన్‌నే అత్యుత్తమ బ్యాటర్: టిమ్ సౌథి



**ముంబై:** ఫాబ్-4లో అత్యుత్తమ బ్యాటర్ ఎవరనే చర్చ కొనసాగుతూనే ఉంది. ఈ డిబేట్‌లో తాజాగా న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ టిమ్ సౌథి చేరాడు. స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, జో రూట్, కేన్ విలియమ్సన్, స్టీవ్ స్మిత్‌లను క్రికెట్ ప్రపంచం ఫాబ్-4గా పిలుస్తారు.అయితే ఇటీవల జో రూట్ టెస్టు ఫార్మాట్‌లో పరుగుల వరద పారిస్తుండటంతో ఫాబ్-4లో అతనే అత్యుత్తమం అని ఇంగ్లండ్ మాజీలు వాదనలు మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో టిమ్ సౌథి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఫాబ్-4లో తమ దేశ ఆటగాడు కేన్ విలియమ్సన్‌నే అత్యుత్తమని సౌథి పేర్కొన్నాడు. "నెట్స్‌లో కేన్‌కు నేను బౌలింగ్ చేశాను. ప్రపంచ అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరైన అతన్ని నెట్స్‌లో ఔట్ చేయడం మా బౌలర్లకు ఎంతో కఠినమైన సవాలు. కేన్ రాణించడాన్ని చూడటం ఎంతో బాగుంది. ఇక మిగిలిన బ్యాటర్లు కూడా అద్భుతమైన వాళ్లే. అందుకే వాళ్లను ఫాబ్-4 అంటారు" అని సౌథి పేర్కొన్నాడు.ఫాబ్-4లో విరాట్ కోహ్లీ ఒక్కడే టెస్టు ఫార్మాట్లో 50 కంటే తక్కువ సగటుతో ఉన్నాడు. పరిమిత ఓవర్ల ఫార్మాట్లు అయిన వన్డే, టీ20ల్లో కోహ్లీదే పైచేయి. కానీ సుదీర్ఘ ఫార్మాట్లో మాత్రం మిగిలిన బ్యాటర్ల గణాంకాలు మెరుగ్గా ఉన్నాయి. జో రూట్ 34 సెంచరీలు, విలియమ్సన్, స్టీవ్ స్మిత్ చెరో 32 సెంచరీలు చేయగా 29 శతకాలే బాదాడు. సగటు పరంగా స్మిత్ (56.97), విలియమ్సన్ (54.98), రూట్ (50.62), కోహ్లీ (49.15) వరుసగా ఉన్నారు. ఫాబ్-4లో విరాట్ కోహ్లీ చివరి ర్యాంక్ ఇస్తానని ఆస్ట్రేలియా మహిళల జట్టు కెప్టెన్ అలిస్సా హీలీ పేర్కొంది. "కోహ్లీకి అన్నింట్లో నంబర్ వన్‌గా రేటింగ్ ఇస్తాను. కానీ ఫాబ్-4లో మాత్రం నాలుగో ర్యాంక్ ఇస్తాను. నంబర్ల పరంగా నాలుగో స్థానం ఇచ్చాను. కానీ కోహ్లీ ఎంతో గొప్ప క్రికెట్ ఆడాడు. ఒత్తిడిలో అతని ఆట ఎంతో విశేషమైనది" అని హీలీ ఓ పోడ్‌కాస్ట్‌లో పేర్కొంది. కాగా, టెస్టు ఫార్మాట్‌లో రూట్ రికార్డులు బ్రేక్ చేస్తూ తానే అత్యుత్తమ ఆటగాడిగా మాజీల నుంచి ప్రశంసల దక్కించుకుంటున్నాడు. తాజాగా రూట్ మరో ఘనత సాధించాడు. టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆరో ఆటగాడిగా రూట్ (12402) చరిత్రకెక్కాడు. కుమార సంగక్కర(12402)ను అధిగమించి ఈ ఘనత అందుకున్నాడు. ఓవల్ వేదికగా శ్రీలంకతో జరుగుతున్న మూడో టెస్టులో ఈ రికార్డు నెలకొల్పాడు.




# చిత్రసీమలో మరో పెళ్లి పెటాకులు

## విడాకులు తీసుకుంటున్నట్లు జయం రవి వెల్లడి



నటుడు జయం రవి సంచలన ప్రకటన చేశారు. 15 ఏళ్ల వివాహ బంధానికి ఆయన స్వస్తి పలికారు. భార్యతో విడాకులు తీసుకున్నట్లు తెలిపారు. గత కొన్ని రోజులుగా రవి తన భార్య ఆర్తితో విడాకులు తీసుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ విషయాన్ని వివరిస్తూ ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఇద్దరం ఇష్టపూర్వకంగానే విడాకులు తీసుకుంటున్నట్లు రవి నోట్‌లో తెలిపారు. జీవితం ఎన్నో అధ్యాయాలతో నిండిన ప్రయాణం. ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాలి. మీలో చాలామంది నన్ను ఆదరించి నాకు మద్దతుగా నిలిచారు. అందుకే నేనెప్పుడు నా అభిమానులతో పారదర్శకంగా, నిజాయతీగా ఉంటాను. నేడు మీ అందరితో ఓ వ్యక్తిగత విషయాన్ని పంచుకుంటున్నా. ఈ విషయాన్ని భారమైన హృదయంతో మీకు చెప్పాల్సి వస్తోంది. ఎన్నో ఆలోచనలు, చర్చల తర్వాత నేను, నా భార్య ఆర్తి విడాకులు తీసుకోవాలనే కఠినమైన నిర్ణయాన్ని తీసుకున్నాం. తొందరపాటుతో ఈ నిర్ణయం తీసుకోలేదు. మా ఇద్దరి మంచి కోసమే ఇలా చేస్తున్నాం. మాతో పాటు మా కుటుంబ సభ్యుల గోప్యతను గౌరవించాలని మీ అందరినీ కోరుతున్నాను. ఈ విషయంపై ఆరోపణలు మానేయాలని అందరినీ కోరుతున్నా, ఇది పూర్తిగా మా వ్యక్తిగత విషయం. సినిమాల్లో నటిస్తూనే ఉంటాను. మీ అందరికీ వినోదాన్ని పంచడం కోసం కష్టపడతాను. ఎప్పటికీ మీ జయం రవిగా మీ గుండెల్లో ఉంటా. ఎప్పటికీ ఇలానే సపోర్ట్ అందిస్తారని ఆశిస్తున్నా' అని జయం రవి పేర్కొన్నారు.





## రిలేషన్‌షిప్‌లో చేదు అనుభవాలు

# నటి తమన్నా స్వానుభవం

రిలేషన్‌షిప్‌లో తాను కూడా కొన్ని చేదు అనుభవాలు ఎదుర్కొన్నానని నటి తమన్నా చెప్పారు. టీనేజ్‌లోనే తొలిసారి ప్రేమలో పడ్డానని.. కొన్ని కారణాలతో అది వర్కౌట్ కాలేదని తెలిపారు. తన జీవితంలో రెండు బ్రేకప్స్ ఉన్నాయని వివరించారు. ఇప్పటివరకూ రెండుసార్లు నా హృదయం ముక్కలైంది. ఆ సమయంలో నాకెంతో బాధగా అనిపించింది. టీనేజ్‌లో ఉన్నప్పుడే తొలి హార్ట్‌బ్రేక్ ఎదుర్కొన్నాను. ఒక వ్యక్తి కోసం నచ్చిన జీవితాన్ని వదులుకోవడం నాకు నచ్చలేదు. జీవితంలో ఏదో సాధించాలని.. కొత్త విషయాలు అన్వేషించాలనేది నా భావన. ఆ కారణంతోనే ఆ బంధం నిలవలేదు. ఆ తర్వాత మరో వ్యక్తితో కొంతకాలం రిలేషన్‌లో ఉన్నా. అయితే.. అతడు నాకు సెట్ కాడనిపించింది. ప్రతి చిన్న విషయానికీ అబద్ధం చెప్పేవాళ్లంటే నాకు ఇష్టం ఉండదు. అలాంటి వ్యక్తితో బంధాన్ని కొనసాగిస్తే ప్రమాదం అని అర్థమైంది. అలా అది కూడా ముగిసిపోయిందని తమన్నా తెలిపారు. రాజమౌళితో వర్క్ చేయడంపై స్పందిస్తూ.. బాహుబలి' కోసం నేను రాజ మౌళితో కలిసి పని చేశాను. అద్భుతమైన వ్యక్తి. కమర్షియల్ చిత్రాల్లోనూ భావోద్వేగాలను కీలకంగా చూపిస్తారు. మూగజీవాలు-మనుషుల మధ్య ఉండే ఎమోషన్స్‌నూ చక్కగా తెరపైకి తీసుకువస్తారు. కథ చెప్పే విధానం బాగుంటుంది. ఆయన ప్రీ ప్రొడక్షన్ మరో స్థాయిలో ఉంటుంది. సీన్ ఏదైనా సరే.. నటీనటుల కంటే ముందు ఆయనే రిహార్సల్స్ చేస్తారు. 'బహుబలి'లో కొన్ని సన్నివేశాల్లో నేను విల్లు పట్టుకుని కనిపిస్తా. ఆ సీన్స్‌లో ఎలా యాక్ట్ చేయాలో ఆయనే నాకు వివరించి చెప్పారని తెలిపారు. దక్షిణాది చిత్రాల్లో ఎక్కువగా ఎమోషన్స్ ఉంటాయని.. భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వారు సినిమా కథలు రాస్తారన్నారు. అనుకు న్న కథను పూర్తిస్థాయిలో స్క్రీన్‌పైకి తీసుకు వచ్చేందుకు కష్టపడతారని కొనియాడారు. దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ వరుస ప్రాజెక్ట్‌లు చేస్తున్నారు తమన్నా. 'స్త్రీ 2'లో స్పెషల్ సాంగ్ చేశారు. ఆమె కీలక పాత్రలో నటిస్తున్న 'ఓదెల 2' చిత్రీకరణ దశలో ఉంది. తమన్నా కొంతకాలంగా విజయ్ వర్మతో రిలేషన్‌లో షిప్‌లో ఉన్న విషయం తెలిసిందే. 'లస్ట్ స్టోరీస్' సమయంలో తమ మధ్య రిలేషన్ మొదలైందని ఇప్పటికే ఈ జంట పలు సందర్భాల్లో తెలియజేసింది.

# ఉరుకు పటేల.. సాదాసీదా లవ్ స్టోరీ




'ఉలవచారు బిర్యానీ'తో కథానాయకుడిగా పరిచయమయ్యారు తేజస్ కంచర్ల. తదుపరి 'హుషారు' చిత్రంతో విజయం అందుకున్నారు. పాయల్ రాజ్‌పుత్‌లో 'ఆర్‌డిఎక్స్ లవ్' చిత్రం చేశారు. అది అంతగా ఆకట్టు కోలేదు. తాజాగా ఆయన 'ఉరుకు పటేల' అంటూ వినాయక చవితి సందర్భంగా థియేటర్స్‌లోకి వచ్చారు. 'గెట్ ఉరికిరైడ్' అన్నది సినిమా ట్యాగ్ లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను నిర్మించారు. ఈ చిత్రంలో ఎలా ఉందో చూద్దాం. గ్రామ సర్పంచ్ రామరాజు (గోపరాజు రమణ) కుమారుడు పటేల (తేజస్ కంచర్ల). తన తండ్రిని ఎవరైనా చిన్న మాట అన్నా సహించదు. ఏడో తరగతితో చదువు ఆపేసిన పటాలాకు ఊర్లోనే కాదు, పక్క ఊరి వాళ్లు కూడా అమ్మాయిని ఇవ్వరు. తనకు మాత్రం బాగా చదువుకున్న అమ్మాయిని పెళ్లాడాలని కోరిక. ఓ స్నేహితుడి పెళ్లిలో డాక్టర్ అక్షర (ఖుష్బూ చౌదరి) పరిచయమవుతుంది. పరిచయం స్నేహంగా మారాక, ఓ ప్రమాదం నుంచి ఆమెను కాపాడతాడు పటేల.. అప్పటి నుంచి అతని ప్రేమలో పడుతుంది అక్షర. అసలు చదువులేని అబ్బాయిని డాక్టర్ వృత్తిలో ఉన్న ఆమె ప్రేమలో పడటానికి, పెళ్లి చేసుకుంటాను అనడానికి కారణమేంటి? అక్షర పుట్టినరోజున విష్ చేయడానికి వెళ్లిన పటేలాకు ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి. అక్షర కుటుంబాన్ని చూసి పటేల భయపడటానికి కారణమేంటి అన్నది మిగతా కథ. తెలంగాణలోని ఓ పల్లెలో సాగే సింపుల్ లవ్, థ్రిల్లర్ ఇది. సర్పంచ్ అయిన తండ్రి వెనుక తిరుగుతూ సరదాగా లైఫ్ సాగించే ఓ కుర్రాడి కథ. ప్రేమించి, పెళ్లి చేసుకుంటానన్న ఓ యువతి అతన్ని ఎందుకు చంపాలనుకుంటుంది అన్నది ట్విస్ట్. పథమార్ధం అంతా స్నేహితులు, లవ్, కామెడీతో ఫస్టాప్ సరదాగా సాగిపోతుంది. ఇంటర్వెల్ దగ్గర అసలు కథేంటి అన్నది రివీల్ అవుతుంది. నరబలి, వేరొక వ్యక్తి రక్తంతో తడిపితే అనారోగ్యంతో ఉన్న మనిషి లేచి నిలబడతారు అన్న మూఢనమ్మకాలు, వాటి ప్రభావం మనిషిపై ఎలా ఉంటుందనేది చెప్పారు. ఫస్టాఫ్ ఫన్‌గా సాగినా చాలా సినిమాల్లో చూసిన భావనే కలుగుతుంది. ఇదే కథను కామెడీ థ్రిల్లర్‌లా కాకుండా పూర్తిగా థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కించి ఉంటే ఇంపాక్ట్ బావుండేది. అయితే దర్శకుడు వివేక్ థ్రిల్లింగ్ అంశాలతోపాటు చక్కని ప్రేమ కథ, కామెడీని కూడా అందించాలనుకునే ప్రయత్నం చేశారు. సెకెండాఫ్ ట్విస్ట్ బావుంది. కాకపోతే ఆసుపత్రి సన్నివేశం లెంగ్త్ ఎక్కువ లేకుండా చూసుకుంటే బావుండేది. ఇంటర్వెల్ ముందు ట్విస్ట్, లక్లైమాక్స్ ముందు మరొక ట్విస్ట్... ఆ రెండింటి ఆధారంగా దర్శకుడు కథ నడిపించారు. ట్విస్ట్‌లు బాగానే ఉన్న వాటికి మధ్యలో ఉన్న సన్నివేశాలు రక్తికట్టించలేదు. ఇక ఆర్టిస్ట్‌ల విషయానికొస్తే.. పటేలగా తేజస్ కంచర్ల పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యారు. సినిమా సినిమాక్కు ÷న్ అవుతూ ఈ చిత్రంలో చక్కని నటన కనబర్చారు. తనలో ఈజ్, ఎనర్జీ తెరపై అలరించింది. డాన్స్‌లతో కూడా అలరించాడు. కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైన ఖుష్బూ చౌదరి అందం, అభినయంతో ఆకట్టుకుంది. గోపరాజు రమణ క్యారెక్టర్ ఓకే అనిపించింది.

# సుధీర్ బాబు.. మా నాన్న సూపర్ హీరో




ఈ ఏడాది హరోంహర సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్‌బాబు. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న తాజా చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. ఇప్పటికే ఫాదర్స్ డేసందర్భంగా రిలీజ్ చేసిన ప్రీలుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ షేర్ చేశారు. చేతక్ బండిపై కూరగాయలు తీసుకెళ్తున్న సుధీర్ బాబు, స్కూల్‌కెళ్తున్న చిన్నారికి షేక్ హ్యాండ్ ఇవ్వడం ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. 'లూసర్' వెబ్‌సిరీస్ ఫేం అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వి సెల్యులాయిడ్, సీఏఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో విభిన్న కథాంశంతో ఈ మూవీని తెరకెక్కించబోతున్నామని ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశాడు దర్శకుడు.


Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657